

ఆర్టీసీ బస్సులో మంటలు

- ప్రయాణికులకు తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-సూర్యాపేట

ఖమ్మం డిపోకు చెందిన TS 04 Z 0198 నంబర్ గల ఆర్టీసీ (ఇంద్ర ఏసీ) బస్సు బుధవారం తెల్లవారుజామున ఖమ్మం నుండి హైదరాబాద్‌కు ప్రయాణికులతో వెళ్తుండగా చివ్వేంల వద్ద బస్సులో సాంకేతిక లోపం తలెత్తింది.దీంతో ప్రయాణికులను మరో బస్సులో పంపి బస్సు రిపేర్ కోసం డ్రైవర్ సూర్యాపేట డిపోకు తరలిస్తుండగా పట్టణంలోని ఖమ్మం రోడ్డు సమీపంలో బస్సులో ఒక్కసారిగా మంటలు అలుముకున్నాయి.అప్రమత్తమైన డ్రైవర్ ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకొచ్చారు.అప్పటికే బస్సు పూర్తి స్థాయిలో మంటలకు దగ్ధమైంది.షాట్ సర్క్యూట్ కారణంగానే బస్సులో మంటలు సంభవించినట్టు సంబంధిత అధికారులు తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 30 మార్చి 2023

మహిళలకు సమాన ఆస్తిహక్కు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో మహిళలకు సమాన ఆస్తి హక్కును కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మండవ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు.టీడీపీ ఆవిర్భావంతోనే ప్రజలకు, పేదలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా భవనాలు, పెన్షన్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు వెంకట్రావునాయక్, మీసాల సైదులు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, వల్లభదాసు కోటేశ్వరరావు, కనకరత్నం, నర్సింహాచారి పాల్గొన్నారు.

ఎవరికి...వారే

- చీలిపోయిన కాంగ్రెస్ క్యాడర్
- పోటాపోటీగా జోడయాత్ర
- అయోమయంలో నియోజవర్గ ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వర్గ విభేదాలకు పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ.. గల్లీ నుంచి మొదలుకొని ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు సహజం. కానీ ఇదంతా అధికారంలో ఉన్నప్పుడు సాగింది. ఇప్పుడు పదేళ్లుగా అధికారం లేక చతికిల పడ్డ ఆ పార్టీ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుంది. ఇలాంటి పరిస్థితిలో అందరూ ఒక తాటిపైకి వచ్చి పార్టీని కాపాడాల్సింది పోయి ఎవరికి వారే అనే చందంగా వ్యవహరిస్తూ పార్టీకి మరింత నష్టం కలిగిస్తున్నారు. గతంలో ఒక తాటిపై నడిచిన మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ క్యాడరు కొత్త వారి చేరికతో గ్రూపులుగా విడిపోయారు. పాత కొత్త అనే తేడాతో ఎవరికి వారే కార్యక్రమాలు చేస్తూ పోతున్నారు. మిర్యాలగూడలో నెలకొన్న గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికేందుకు కాంగ్రెస్ పెద్దాయన కుందూరు జానారెడ్డి జోక్యం చేసుకొని అందరిని రాజీపరిచారు. ఇకమీదట అందరూ కాంగ్రెస్ జెండా కింద పని చేస్తారని, గ్రూపులు ఉండవని, హాత్ సే హాత్ జోడోయాత్ర కలిసి చేస్తారని చెప్పి పది రోజులు కాకముందే అతని మాటను సైతం ధిక్కరిస్తూ గ్రూపులను కొనసాగిస్తున్నారు. ఎవరికి వారే తమ బడా నాయకుల ఆశీస్సులతో కార్యక్రమాలు చేసుకుంటూ పార్టీ ప్రతిష్ట కాకుండా వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకుంటున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో నాలుగు వర్గాలు కుందూరు జానారెడ్డి అనుచరుల వర్గం, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి వర్గం, బత్తుల లక్ష్మారెడ్డి వర్గం, కేతావత్ శంకర్ నాయక్ వర్గంగా చీలిపోయి కార్యక్రమాలు చేస్తున్నారు. వీరిలో ఇప్పట్లో ఐక్యత కనిపించే పరిస్థితి లేదు.

వ్యక్తిగత ఎజెండాతో జోడో యాత్ర...

నియోజవర్గంలో ప్రధానంగా నాలుగు గ్రూపులు ఉన్నప్పటికీ రెండు గ్రూపులు మాత్రం పోటాపోటీగా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇరువర్గాల సైతం కాంగ్రెస్ జెండాతో గ్రామ గ్రా వ హా న



తిరుగుతూ వ్యక్తిగత ఏజెండాతో యాత్ర చేస్తూ వ్యక్తిగత ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. క్యాడర్ రెండు వర్గాలుగా చీలుపై వారి వారి నాయకుల యాత్రలో పాల్గొంటూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఒకరు మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల్లో యాత్ర చేస్తుండగా మరొకరు దామరచర్ల, అడుదలపల్లి మండలాల్లో యాత్ర చేస్తున్నారు. యాత్రలో ఎవరికి వారే వ్యక్తిగతంగా తమ పేరుపై పాటలు తయారు చేయించుకుని వాటిని గ్రామాల్లో ప్రదర్శిస్తూ ఇమేజ్ పెంచుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పాటలు కాకుండా వ్యక్తిగత పాటలు ఉండడంతో ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టకుండా, తమ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించకుండా యాత్రలు చేస్తున్నారు. ఒకరు ఇప్పటివరకు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను వివరిస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతుండగా.. మరొకరు ఎన్నో ఏండ్లుగా పార్టీలు నమ్ముకొని ప్రజా సేవలో అంకితమయ్యానని, తనను ఆశీర్వదిస్తే ప్రజల రుణాన్ని తీసుకుంటానని ఎవరికి వారే వ్యక్తిగత ప్రచారం చేసుకుంటున్నారు.

అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల నాయకులు ఎవరికి వారే యాత్రలు చేస్తున్నడంతో కాంగ్రెస్ క్యాడర్ అయోమయంలో నెలకొంది. ఎన్నో ఏండ్లుగా పార్టీని నమ్ముకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నిజమైన క్యాడర్ నాయకుల తీరుతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. కష్టనష్టాల్లో పార్టీకి అండగా ఉన్న నాయకులు, కార్యకర్తలు నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి వారే యాత్రలు చేయడం... పార్టీని వదిలి వ్యక్తిగత ఇమేజ్ పెంచుకునే పనిలో ఉండడంతో నిజమైన కేడర్ ఆ యాత్రలో పాల్గొనకుండా మౌనంగా ఉంటున్నారు. పార్టీ అభివృద్ధి కాకుండా వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునేందుకు ఎవరికి వారే యాత్రలు చేస్తున్నారని ఆ పార్టీలోని అసంతృప్తి నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇలాగనే ఉంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో వాటికి తీరని నష్టం జరుగుతుందని పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయకులు చర్చించుకుంటున్నారు.



ఆట్రాసిటీ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలకు సంబంధించి వెంటనే స్పందించి కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు, ఎక్స్‌గేషియా వివరాలను ఇల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి దయానందరాణి వివరిస్తూ 2016 నుండి ఇప్పటివరకు 25 కేసులు నమోదయ్యాయన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి త్వరితగతిన కేసును విచారణ చేసి ప్రాథమికంగా 25శాతం నష్టపరిహారం ఇప్పించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సివిల్స్ రైట్స్‌డే నిర్వహించినప్పుడు కమిటీసభ్యులను ఆహ్వానించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎస్పీ రాజేంద్రప్రసాద్, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, వెంకారెడ్డి, కిషోర్‌కుమార్, సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, ఎస్‌సీకార్పొరేషన్ ఈడీ శిరీష, డీటీడీఓ శంకర్, డీఎఫ్ఓ ఉపేందర్‌సింగ్ ,ఎస్‌డీపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ పీపీ రాథోడ్ సుభాష్,అడ్వకేట్ దాచేపల్లి లింగయ్య కమిటీ సభ్యులు వెంకారెడ్డి, సీహెచ్.రాములు, ఎన్.ప్రకాష్‌బాబు, గూగుల్ అచ్చమ్మ, బుక్కా రవి, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

పేపర్ లీకేజీ పై ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని సెట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టీడీపీ జెండా ఎగుర వేసి కేక్ కట్ చేశారు. నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడారు.ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న గొప్ప పార్టీ టీడీపీ అని టీడీపీ తోనే పేదల సంక్షేమం. అభివృద్ధి కి బాటలు వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాక్కన అప్పారావు. మండల కన్వీనర్ ఏర్పుల సుదర్శన్ . నాయకులు ముత్యాల విజయ్ కుమార్. అవ్వారీ సుబ్బారావు.పగిల్ల రవీందర్.బోల్లేపల్లి భగవంతు వలిగొండ మాధవ్ గోపరాజు బిక్షం.. మోగుధల యాదయ్య.రాములు బొడ్డుపలి నరసింహ పాల్గొన్నారు.

రెండో భద్రాద్రిగా పేరుగాంచిన మిర్యాల

- ఆకాశమంత గాలిగోపురం
- మహాభారతం, రామాయణం యుద్ధ విశేషాలు కన్పించే శిల్పాలు
- ఏర్పాట్లు పూర్తి -సర్పంచ్ కనకటిసునీత వెంకన్న

నవతెలంగాణ-నూతనకల్

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన కలిగిన మండలపరిధిలోని మిర్యాల సీతారామచంద్రస్వామి దేవాలయం భక్తుల కోరికలు తీర్చే గొప్ప ఆధ్యాత్మిక దేవాలయంగా విరాజిల్లుతుంది.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మరుగునపడ్డ ఆలయ ప్రతిష్ఠ వైభవం ప్రజాదారణ స్వరాష్ట్ర పాలనలో నూతన జిల్లాలో అభివృద్ధికి పురుడు పోసుకుంది.మూడేండ్ల కింద అప్పటి కలెక్టర్ సురేంద్రమోహన్ సుమారు రూ.11.95లక్షలు కేటాయించి ఆలయం చుట్టూ సీసీ రోడ్డునిర్మాణం, ఆలయంలో గదుల పునర్నిర్మాణం చేయడంతో ఆలయ పరిసరాలు అందంగా కనిపిస్తున్నాయి.ఇప్పుడు పూర్వ వైభవానికి సిద్ధమవుతుంది. శ్రీరామనవమి సందర్భంగా పది రోజుల పాటు ఈ ఆలయంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ఈ కల్యాణమహోత్సవానికి సూర్యాపేట, నల్లగొండ, ఖమ్మం, వరంగల్,మహబూబాద్ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు ఆలయాన్ని చేరుకుంటారు.



ఆలయ విశిష్టత :

పూర్వం ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.శ్రీ రాముడు కైకేయి కోరిక మేరకు అయోధ్యను వదలి సీతాలక్ష్మణ సమేతంగా అరణ్యవాసానికి వెళ్తుండగా ప్రస్తుత ఆలయ ప్రాంగణంలో కొంతసేపు సేద తీరాలని ప్రచారంలో ఉంది. అందువల్ల ఎక్కడ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించామని స్థానికులు చెబుతున్నారు.ఆలయ నిర్మాణం జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ప్రతిఏడాది శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ధ్వజారోహణం సందర్భంగా వేసి గరుడ ముద్దను ఆరగించిన మహిళలకు సంతానప్రాప్తి కలుగుతుందని, భక్తులు వెంటనే కోరికలు తీరుతాయని వారి నమ్మకం.

ప్రత్యేక ఆకర్షణగా గాలిగోపురం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలోనేఎత్తైన గాలిగోపురాలలో ఒక్కటైన ఈ గోపురం 1942లో కాస రంగయ్య నిర్మించిన ఈ ఆలయంలో గొప్ప శిల్పకళా సంపద ఉంది.52 అడుగుల ఎత్తు కలిగి ఉన్న భారీ గాలిగోపురం ఈ ఆలయ విశిష్టత చెప్పుకుంటున్నారు.గాలిగోపురంపై రామాయణం, మహాభారతం ఇతివృత్తాలను యుద్ధాలు చేసే సంఘటనలను తెలియజేసే శిల్పకళను కలిగిన ఉండడం ఈ గాలి గోపురం యొక్క ప్రత్యేకత.కోనేరు1942వ సంవత్సరంలో ఆలయానికి చెందిన కోనేరును దాదాపు 50 అడుగుల లోతు రాతి కట్టడంతో మెట్లు కట్టారు.అందులో ఇప్పటికీ నీరు ఉండడం విశేషం.



కల్యాణమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

అలయ కమిటీ చైర్మెన్- కనకటి పల్ల వెంకన్న

సుమారు ఆరు జిల్లాల నుండి వచ్చే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ ఏర్పాట్లను పూర్తి చేశాం.అధికసంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

ఉపసర్పంచ్-మన్నెం రమేష్

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించి, కల్యాణమహోత్సవం, పట్టు వస్త్రాలను ప్రభుత్వం అధికారికంగా అందించాలి. ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన గొప్ప ఆధ్యాత్మికకేంద్రంగా పేరుగాంచిన మిరియాల సీతారామచంద్రస్వామి ఆలయం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. గతం కంటే వైభవంగా సర్పంచ్ కనకటి సునీత వెంకన్న, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో రెండవ భద్రాద్రిగా పేరు ప్రతిష్ఠలు కలిగిన సీతారామచంద్రస్వామి వివాహ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ఆలయంలో కోరిన వారికి కోరికలు తీరుతాయని నమ్మకం భక్తుల్లో ఉంది.ఈ అలయాన్ని మరింత అభివృద్ధి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు వసతులు కల్పిస్తే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.కాబట్టి ప్రభుత్వ అధికారులు స్పందించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.







నాలుగేండ్లలోనే... నీలగిరి అభివృద్ధి

- రూ.1,500 కోట్ల తో పనులు
- ఒక్క జిల్లాకేంద్రానికే రూ.900 కోట్లు మంజూరు
- కేసీఆర్ దత్తతతోనే నల్లగొండ శస్యశ్యామలం
- త్వరలోనే జిల్లాకు ఐటి కొలువులు


సబ్బండ వర్గాల ప్రజల పట్ల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక దృష్టిఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల తరబడి తీవ్ర వెనుకబాటుకు గురైన నియోజకవర్గం నల్లగొండ. గత 20 సంవత్సరాల నుండి పట్టించుకునే పాలకుల్లేక, అభివృద్ధికి సరిపడా నిధులు లేకపోవడంతో నీలగిరి అభివృద్ధి చెందడంలో కుంటుపడింది. పట్టణంలో ఇరుకు రోడ్లు, అధ్వానమైన డ్రైయినేజీ వ్యవస్థ, కరువైన మౌలిక వసతులతో అనేక సమస్యలు ప్రజలను వేధించేవి. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నాలుగేండ్లలోనే నల్లగొండ రూపురేఖలు మారాయి.


నవతెలంగాణ -నల్గొండ

దశాబ్దాల నాటి దారిద్ర్యం వీడి నల్లగొండ కొత్త వెలుగులు ప్రసరిస్తున్నాయి. కేవలం నాలుగేండ్లలోనే దాదాపు రూ.1,500 కోట్ల అభివృద్ధి సాధ్యమైంది. నల్లగొండ ను దత్తత తీసుకున్న సీఎం కేసీఆర్ రూ.900 కోట్లు కేటాయిచడంతో శరవేగంగా పట్టణాభివృద్ధి జరుగుతున్నది. ఇప్పటికే మంజూరైన రూ.716.77 కోట్లతో జిల్లాకేంద్రం రహదారులు విశాలంగా మారాయి. ప్రధాన వీధుల్లో జంక్షన్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. సమీకృత మార్కెట్ , మినీ పార్కులతో పట్టణం కలకలలాడుతుంది. జిల్లా కేంద్రంతో పాటు మరోవైపు నియోజకవర్గంలోని నల్లగొండ, కనగల్, తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లోనూ అభివృద్ధి కొనసాగుతుంది.

రూ.1500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి...

20 ఏండ్లు ఒకే వ్యక్తి ఆధీనంలో ఉన్న నల్లగొండ నియోజకవర్గం వెనుకబాటుకు గురికాగా కేసీఆర్ దత్తత తీసుకున్న నల్లగొండను నాలుగేళ్లలోనే ప్రగతి పథంలో పయనిస్తున్నది. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపడంతో జిల్లా కేంద్రం మరింత అభివృద్ధి బాట పట్టింది. 15 వందల కోట్లతో నియోజకవర్గం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నది. ప్రధానంగా నీలగిరి పట్టణం రూ.900 కోట్లతో అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటున్నది. రూ.50 కోట్లతో ఐటీ హబ్ నిర్మాణం చేపడుతున్నారు.36 కోట్లతో ఎన్‌జీ కళాశాల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని 73 గ్రామ పంచాయతీల్లో దాదాపు వంద కోట్లతో పలు అభివృద్ధి పనులకు పునాది వేశారు.





జిల్లా కేంద్ర ఆస్పత్రికి మరిన్ని నిధులు

పేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర సర్కారు నల్లగొండ జనరల్ ఆస్పత్రిని 250 పడకల నుంచి 550 పడకలకు విస్తరించింది. దీంతోపాటు దవాఖానలో అధునాతన పరికరాలు సమకూర్చడం, వైద్యుల కేటాయింపుతో పేదలకు వైద్యం చేరువైంది. డయాలసిస్ కేంద్రం, పది పడకలతో పాలీ కేర్ క్యాన్సర్ యూనిట్, పిల్లల కోసం 12 పడకలతో ఐసీయూ, రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి 550 పడకలకు ఆక్సిజన్ అందేలా ఏర్పాటు చేశారు. రక్త పరీక్ష నుంచి సిటి స్కాన్ వరకు ఇక్కడే ఉచితంగా చేస్తున్నారు.

మెడికల్ కళాశాల భవనం కోసం రూ 251 కోట్లు.. ...

నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించారు. ఈ మెడికల్ కళాశాలలో ప్రస్తుతం బ్యాచ్‌కు 150 మంది చొప్పున నాలుగు బ్యాచ్‌ల్లో 600 మంది విద్యార్థులు పలు కోర్సుల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. రూ 251 కోట్లతో మెడికల్ కళాశాల భవనం ప్రస్తుతం పట్టణంలోని ఎస్ఎల్‌బీసీ సమీపంలో శరవేగంగా పనులు కొనసాగుతున్నాయి.

అభివృద్ధి చేసి రాష్ట్రానికి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా అందిస్తా......

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ నియోజకవర్గంలో 20 ఏండ్లలో జరుగని అభివృద్ధి ఈ నాలుగేండ్లలోనే చేసి చూపించాను. నల్లగొండను మరో సిరిసిల్ల, సిద్దిపేటలా అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్‌మోడల్‌గా అందించడమే నా లక్ష్యం.నల్లగొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం రూ.900 కోట్లు కేటాయించగా.. ఇప్పటి వరకు రూ.716.77 కోట్లు మంజూరయ్యాయి.నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో తొలి దశలో రూ.33 కోట్లు, మలి దశలో రూ.19.30 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం.ఎస్ఆర్‌ఈజీఎస్ నిధులు మరో రూ.30 కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మూడు మండలాల్లోని 73 గ్రామ పంచాయతీల్లో రూ.19.80 కోట్లతో ట్రాక్టర్ల కొనుగోలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, రైతు వేదికల నిర్మాణంప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి రూ.251 కోట్లు కేటాయించగా పనులు జరుగుతున్నాయి.నల్లగొండలో రూ.50 కోట్లతో ఐటీ టవర్ నిర్మాణ పనులు పూర్తి కావస్తుంది. రూ.36 కోట్లతో నాగార్జున కళాశాలను అధునాతన వసతులతో నిర్మాణం జరుగుతుంది. ఉదయ సముద్రం ట్యాంక్‌బండ్‌కు రూ.75 కోట్లు మంజూరునల్లగొండ పట్టణంలో క్లాక్‌టవర్ సెంటర్ నుంచి మర్రిగూడ బైపాస్ వరకు రోడ్లు, జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయ్యాయి.మున్సిపల్, రాజీవ్ పార్కుల ఆధునీకరణ, కొత్తగా చేపట్టిన అర్బన్ పార్కు, మినీ పార్కుల నిర్మాణాలు పూర్తయ్యాయి.కేశరాజుపల్లి నుంచి దుప్పలపల్లి వరకు రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి.తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలో వాగుపై రూ.4కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



నల్లగొండను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

నియోజకవర్గ ప్రజలు గతంలో ఒకే వ్యక్తికి రెండు దశాబ్దాల పాటు అవకాశం ఇచ్చినా ఈ ప్రాంతాన్ని పట్టించుకోక పోవడంతో అభివృద్ధిలో వెనుకబడింది. నేను ఎమ్మెల్యే అయ్యాక ఇప్పటి వరకు నల్లగొండ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సుమారు రూ.15 వందల కోట్లు తీసుకొచ్చాను. నల్లగొండ పట్టణ అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.900 కోట్లు మంజూరు చేయించా. ఇందులో ఇప్పటికే రూ.716 కోట్లు విడుదల కాగా.. పలు అభివృద్ధి పనులు చేపట్టాం. మరికొన్ని జరుగుతున్నాయి. త్వరలోనే పట్టణం పూర్తి స్థాయిలో అందంగా ముస్తాబవుతుంది. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌తో పట్టణమంతా రాత్రి పూట జిగేల్‌మనేలా ప్లాన్ చేశాం. అదేవిధంగా నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లోని 73 గ్రామ పంచాయతీలు, వాటి పరిధిలోని ఆవాసాల అభివృద్ధికి పల్లె ప్రగతి, ఎస్‌డీఎఫ్, ఉపాధి హామీ నుంచి రూ.100కోట్లకు పైగా వెచ్చించి సీసీ రోడ్లు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాల నిర్మాణం చేశాం. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నల్లగొండకు ఐటీ హబ్, మెడికల్ కళాశాల తీసుకొచ్చాను. 20 ఏండ్లలో జరుగని అభివృద్ధి ఈ నాలుగేండ్లలోనే చేసి చూపించాం.

పల్లెలు గ్రామ స్వరాజ్యానికి పునాదులు...

దోమలపల్లి మల్లేష్ (అనంతరం)



నల్లగొండ నియోజక వర్గంలోని పల్లెలు గ్రామ స్వరాజ్యానికి నేడు పునాదులు గా ఉన్నాయి. గతంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా పారిశుద్ధ్యం అస్తవస్తంగా తయారయింది. నేడు కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు రోజు తప్పి రోజు వీధులను ఊడ్చడంతో పాటు మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు పార్కులను తలపిస్తున్నాయి. గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు పెద్దవి కావడంతో పచ్చని వాతావరణం నెలకొంది.

గ్రామీణ రోడ్లకు మహర్దశ....

పెరిక సహదేవ్(మామిళ్లగూడెం)



నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చింది. గతంలో గ్రామాలలో కొద్దిపాటి చినుకులు పడిన వీధులన్నీ జలమయం అయ్యేవి. రాత్రిపూట రోడ్లమీద ప్రయాణించాలన్న జంక్ పుట్టేది. రాష్ట్రంలో కెసిఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చాక కంచర్ల భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి గ్రామాలలోని రోడ్లన్నీ బాగుపడ్డాయి. గ్రామ సమస్యలు తీర్చిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి రుణపడి ఉంటాం.

ట్రాఫిక్ సమస్య తీరింది

బొంతల శంకర్(నల్లగొండ)



జిల్లా సెంటర్‌గా ఉండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరింది. మరి గూడ బైపాస్ నుండి గడియారం సెంటర్ వరకు, మనందరికీ బస్టాండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు, కలెక్టర్ కార్యాలయం నుండి మిర్యాలగూడ రోడ్డు నాలుగు లైన్ల రోడ్డు పనులు జరుగుతున్నాయి. పట్టణంలో గుంతలమయంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేశారు. హరితహారంలో భాగంగా పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు డివైడర్ల మధ్య నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరగడంతో పచ్చదనం పరుచుకున్నది. పట్టణంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా గోడలకు వేసిన బతుకమ్మ, రాష్ట్ర చిహ్నాలు, ప్లాస్టిక్ నివారణ వంటి సందేశాత్మక చిత్రాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి

ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డికి సన్మానం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పదవి కాలం ముగియడంతో బుధవారం ఆయన నివాసంలో అనాజీపురం బీఆర్ఎస్ గ్రామశాఖ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి కేశవరెడ్డిల ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్క అశోక్,మాజీ పాల సంఘం చైర్మెన్ ఎదునూరి చంద్రయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ మకొలు శివ, మండల యువజన నాయకులు శ్రీరాం శరత్ యాదవ్ పాల్గొన్నారు



ఫార్మా కంపెనీలో అక్రమ కట్టడాలపై విచారణ



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో గల హిండిస్ ఫార్మా కంపెనీలో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. కంపెనీలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, అనుమతులు లేకుండానే ప్లాంట్ల నిర్మాణం చేస్తున్నారని నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో చిట్యాల ఆర్ఐ కంపెనీకి విచారణకు వచ్చారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నాలా పర్మిషన్ పత్రాలు సమర్పించాలని కోరగా కంపెనీ యజామాన్యం రేపటి వరకు అందజేస్తామని గడువు కోరారు. అధికారులతో పాటు వెలిమినేడు గ్రామానికి చెందిన ఫిర్యాదుదారులు ఉన్నారు.

అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. గత సంవత్సరం మార్చి 30వ తేదీ నుండి ఇప్పటివరకు ఆదాయం నగదు రూ.1,89,570లు వచ్చినట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకులు ఎం.వెంకటలక్ష్మి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ శీలా సత్యనారాయణ, ఆలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ కస్పరాజు వెంకన్న, సిబ్బంది మల్లారెడ్డి, భక్తులు రాపోలు లక్ష్మయ్య, కమ్మర దేవి, బుద్దగోని మంజుల, తీగల పార్వతమ్మ, వేమన, హోం గార్డు దోటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన.. ప్రాథమిక ఆరోగ్యం

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- కనీస సౌకర్యాలు కనుమరుగు
- కాలిపోయిన ఫ్యాన్లు

నవతెలంగాణ-పెద్దవూర

పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలు.. అలాంటి పల్లెల్లో జీవనం సాగిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురైతే వైద్యం సేసి సరైన మందులు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. పెద్దవూరమండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు లేక, సిబ్బంది లేక వెలవెలబోతుంది.

కనీస సౌకర్యాలు కనుమరుగు

ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు తాగు నీళ్ల, మూత్రశాలులు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు లేక అందులో పనిచేసే సిబ్బందికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు. ఆస్పత్రికి వచ్చిన రోగులు టాబ్‌లెట్ వేసుకుందామన్నా చుక్క నీళ్ల దొరకవు. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది బాటిళ్లల్లో నీళ్ల తెచ్చుకుంటారు. వేసవికాలం కావడం దాహం తీర్చుకోనుటకు గంట గంటకు సెంటర్‌కు వెళ్లడం జరుగుతుంది. దాంతో వైద్యం సక్రమంగా అందడం లేదు. మెయింటినెన్సు నిధులు వస్తూన్నా చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కావడం లేదు..అన్ని నిధులను స్వాహా చేస్తున్నారు. దీంతో కనీస సౌకర్యాలకు నిధులు లేక ఏడు ఫ్యాన్లు వున్నా రెండు మాత్రమే పని చేస్తున్నాయి. వేసవికాలం ఆస్పత్రికి వచ్చిన రోగులు కొద్దిసేపు కూడా ఉండలేని పరిస్థితి దాపురించింది.



శిథిలావస్థకు చేరిన ఆస్పత్రి

భవనం శిథిలా వస్థలో ఉండి ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితి నెలకొంది. వర్షాకాలంలో ఆస్పత్రి లోపల అంతట నీళ్ల గోడల వెంబడి కారి ఆస్పత్రి గోడలకు కరెంట్ షాక్ సరఫరా అవుతుంది. దీంతో సిబ్బంది భయం భయంగా డ్యూటీలు చేయాలసివస్తుంది. ఒకే ఒక్క వైద్యుడు ఉంటే కనీస సౌకర్యాలు ఉండవు, సిబ్బంది ఉండరు. ఈ రెండు ఉంటే అన్నిరకాల మందులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నూతనంగా వచ్చిన డాక్టర్ నగేష్ ఆస్పత్రికి రోజు వస్తున్నా సిబ్బంది కొరత వేధిస్తోంది.

ఉదయం10 నుంచి సాయింత్రం 5 గంటల వరకే కేంద్రంలో ఉంటున్న సౌకర్యాలు లేక వైద్యం కోసం రోగులు సమీపంలోని పట్టణానికి పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆస్పత్రి ఆవరణలో పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉన్నా కనీస సౌకర్యాలు లేవు. పెద్దవూర మండలంలో 42 వేలమంది జనాభా ఉండగా అందులో దళిత, గిరిజన గ్రామాల వారే ఎక్కువగా ఉన్నారు. ఆరు హాస్టళ్ల కూడా ఉన్నాయి.



పాఠశాల విద్యార్థులు కూడా ఎక్కువగా వస్తుంటారు. ఈ ఆస్పత్రికి గతంలో రోజుకు 100 మందికి పైగా రోగులు వచ్చేవారు. కానీ ప్రస్తుతం సిబ్బంది కొరతతో రోజుకు 40 మంది కూడా రాని పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో మాత్రం ఎవరూ ఉండరు. ఒక స్వీపర్ మాత్రం అక్కడే కాపలాగా ఉంటాడు.

సిబ్బంది కొరత

ప్రస్తుతం అన్ని విధాల రోగులకు మందులు ఉన్నాయని, కుక్క కాటుకు, పాము కాటుకు మందులు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ నగేష్ పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఫస్టు ఎఎన్‌ఎంలు ఆరుగురికి నలుగురు, సెకండ్ ఎఎన్‌ఎంలు ఐదుగురికి ముగ్గురు, థర్డు ఏఎన్‌ఎంలు ఐదుగురికి ముగ్గురు వున్నారు. ఫార్మాసిస్ట్ లేక సంవత్సరంపైగా అయింది. సీనియర్ అసిస్టెంట్, యూడీసీ నల్లగొండకే పరిమితమయ్యారు. ఆస్పత్రికి రాక మూడు నెలలు దాటింది. ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

విధులు నిర్వర్తించేది వీరే

ఏఎన్‌ఎంలు, నలుగురు సెకండ్ ఏఎన్‌ఎంలు ముగ్గురు, సూపర్ వైజర్లు ముగ్గురు మాత్రమే వున్నారు. డీపీఎంఓ, ఏపీఎంఓ,సెకండు గ్రేడ్ ఫార్మాసిస్ట్, ఎంపీహెచ్ఎస్ (02), స్టాఫ్ నర్స్ ఒకరు ఎన్‌హెచ్‌ఎస్ ఒకరు మొత్తం 13 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఒక హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నిషియన్, డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. కుక్కకాటుకే తప్ప పాముకాటు వ్యాక్సిన్ అందుబాటులో లేదు. దీని కోసం 21 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగార్జున సాగర్ ఏరియా ఆస్పత్రికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పుడు ఎండలు దంచి కొడుతున్నాయి. సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు పూర్తి స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధ్వాన్నంగా సబ్ సెంటర్ల పరిస్థితి

మండలంలో 10 సబ్ సెంటర్లు ఉన్నాయి. కానీ ఆ సబ్ సెంటర్‌లో కొందరు ఏఎన్‌ఎంలు మినహా సబ్ సెంటర్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. దాంతో వైద్య సేవలు అంతంతమాత్రమే జరుగుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. టీకాలు వేసేటప్పుడు, వ్యాక్సిన్ వేసేటప్పుడు మాత్రమే సబ్ సెంటర్లలో ఏఎన్‌ఎంలు కనిపిస్తారని, మిగితాసమయాల్లో కొన్ని సబ్ సెంటర్లు మినహా మిగితావన్ని ఖాళీగా ఉంటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

ఫ్యాన్లు వేస్తే గోడలకు షాక్ వస్తుంది

డాక్టర్ నగేష్ (పెద్దవూర)

ఫ్యాన్లు వేస్తే గోడలకు షాక్ వస్తుంది. ఆస్పత్రిలో 13 సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూడీసి సాగర్, నల్లగొండ, పెద్దవూరకు ఒక్కరే అప్పుడవుపుడు వస్తుంటారు. వచ్చేనెలలో ఖాళీలు పిలప్ చేస్తామని ఉన్నతాధికారులు చెప్పారు. తాగునీళ్ల ఏర్పాటు చెస్తాం. మెయింటెనెన్స్ నిదులు ఎంత ఇస్తున్నారో తెలియదు. నేను వచ్చి మూడు నెలలు అవుతుంది. నాకేమి తెలియదు.

గతంలో మెయింటెనెన్స్ నిధులు రెండులక్షలు ఇచ్చేవారు

డాక్టర్ కొండల్‌రావు (డీఎంహెచ్‌ఓ)

2013-14లో ఆస్పత్రికి రెండు లక్షలు మెయింటినెన్స్ నిధులు ఇచ్చేవారు. ఇప్పుడు సగానికి పైగా తాగించారు. 2017-18 నుంచి రూ.87,500 లు ఇస్తున్నారు. ఇవి డీఎంహెచ్ఓ అకౌంట్ నుండి పీహెచ్‌సీ అకౌంట్‌లోకి బదిలీ చేస్తారు. హాస్పిటల్ సిబ్బంది అంత సంతకం చేస్తేనే డబ్బులు ఇస్తారు. రోగులకు తాగునీళ్ల, సదుపాయాలు ఏర్పాటు చేస్తాం.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా మోడీ

- టీఎస్పీఎస్సీపై విపక్షాల రాజకీయ దుష్ప్రచారం
- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి




నవతెలంగాణ-నల్లగొండ

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు మోడీ ప్రభుత్వం ముప్పుగా మారిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అణిచివేత చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కోర్టు తీర్పు రాగానే గంటల వ్యవధిలో అనర్హత వేటు వేయడం, ఇల్లు ఖాళీ చేయించడం వంటి చర్యలు అన్నింటిని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలపై సాగిస్తున్న దాడిగానే పరిగణించాలి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలపై అనవసర కేసులతో వేధింపులకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం తన మిత్రుడైన ఆధాని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడితే చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాఫెల్ కొనుగోలు అవినీతిని సైతం తొక్కి పెట్టారన్నారు. అదే సమయంలో 100 కోట్ల లిక్కర్ స్కామ్ పేరుతో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసే కుట్రతో కవితను అప్రతిష్ట పాలు చేసేందుకు మాత్రం కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని చెప్పారు. గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని రాష్ట్రాల హక్కుల హరిస్తూ ప్రతిపక్ష ప్రభుత్వాలను బలహీనపరిచేలా, పరిపాలన దెబ్బతీసేలా చట్టసభలు ఆమోదించిన బిల్లులను పెండింగ్‌లో పెడుతూ కేంద్రం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందన్నారు. కేంద్రం నుంచి అందించాల్సిన నిధులు ఇవ్వకుండా ఆంక్షలు పెడుతూ ఆర్థికంగా, రాజకీయంగా ప్రతిపక్ష ప్రభుత్వాలను బలహీనపరిచే చర్యలను మోడీ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది అన్నారు. గవర్నర్ యూనివర్సిటీ బిల్లు ఆమోదించి ఉంటే ఇప్పటికే రిక్రూట్మెంట్ పూర్తికావచ్చేదన్నారు. టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణలో తప్పులు జరిగిన మాట వాస్తవమేనని, ప్రభుత్వం వెంటనే సిట్ వేసి నిందితులను అరెస్టు చేసి భవిష్యత్తు పరీక్షలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. సీఎం కేసీఆర్ మంచి విజన్‌తో ముందుకు వెళ్తున్నారని టీఎస్పీఎస్సీ పరీక్షలలో పారదర్శకత కోసం ఇంటర్వ్యూలను సైతం తొలగించారని, నిజాయితీపరుడైన అధికారి జనార్ధన్‌రెడ్డిని చైర్మెన్‌గా నియమించారన్నారు. కొందరు స్వార్థంతో చేసిన పేపర్ల లీకేజీ వ్యవహారాన్ని విపక్షాలు తమ రాజకీయ స్వార్థం కోసం మంత్రి కేటీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకు వాడుకుంటూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో సమర్థ నాయకుడిగా, ముఖ్యమంత్రి అభ్యర్థిగా గుర్తింపు తెచ్చుకున్న మంత్రి కేటీఆర్‌ను అబాసుపాలు చేసేందుకు పేపర్ల లీకేజీ వివాదం ఆసరాగా ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్‌లు బురదజల్లే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని బలహీనపరిచే లక్ష్యంతోనే ప్రతిపక్షాలు కవిత, కేటీఆర్‌లపై దుష్ప్రచారం చేస్తున్నాయని, సీఎం కేసీఆర్ పాలన పట్ల వ్యక్తం అవుతున్న ప్రజాధరణ కింద ప్రతిపక్షాల ఆటలు ఓడిపోక తప్పదన్నారు.

పురపాలక వార్షిక బడ్జెట్‌కు కౌన్సిలర్లు ఆమోదం

- సమావేశాలను బైకాట్ చేసిన బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం
- పట్టణం శరవేగంగా అభివృద్ధి
- చైర్మెన్ మందడి సైదిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ 2023-24పురపాలక వార్షిక బడ్జెట్‌కు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన వార్షిక బడ్జెట్ జరిగింది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లు బై కాట్ చేశారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి అంచనా బడ్జెట్ రూ.784.86 కోట్లు రూపొందించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ అంచనా వ్యయం పెరగడంతో అధికార పార్టీ కౌన్సిలర్లు సంతోషం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నుండి రూ7.1 కోట్లు, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ పట్టణ ప్రగతి ద్వారా రూ.7.1 కోట్లు, రోడ్లు గ్రాండ్స్ ద్వారా రూ 50 లక్షలు, స్వచ్ఛభారత్ స్వచ్ఛ తెలంగాణ కింద రూ 2.50 కోట్లు, సీఎం భరోసా నిధులు రూ.294 కోట్లు, అమృత సిటీ కింద రూ.272 కోట్లు వస్తాయని అంచనా బడ్జెట్‌లో పొందుపరిచారు. వివిధ పన్నుల రూపంలో మున్సిపాలిటీకి రూ.60 కోట్లు, వస్తాయని అంచనా వేశారు. 2024 ప్రారంభ నిలువ 10 కోట్ల 10 లక్షలు అంచనా వేశారు. ఈ వార్షిక సంవత్సరం క్యాపిటల్ ఆదాయం రూ.719.23 కోట్లు ఉండగా క్యాపిటల్ వ్యయం రూ.539.63 కోట్లు బడ్జెట్‌లో పొందపరిచారు. ఉద్యోగుల వేతనాలకు రూ1.10 కోట్లు, ఔవుట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలకు రూ.19.03 కోట్లు, బ్లీచింగ్ పౌడర్‌కు రూ.35 లక్షలు, పారిశుధ్య ఖర్చులు రూ.35 లక్షలు, ఆయిల్ ఖర్చులు 45 లక్షలు, వాహనాల ఇన్సూరెన్స్‌కు 35 లక్షలు, వీధి దీపాల విద్యుత్ నిర్వహణ ఖర్చులు రూ2.52 కోట్లు, నీటి వినియోగ విద్యుత్ నిర్వాహణ చార్జీలు రూ.6.60 కోట్లుగా బడ్జెట్‌లో పొందపరిచారు. ఈ సంవత్సరం పెంచిన బడ్జెట్‌కు అనుగుణంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని ఆయా వార్డుల కౌన్సిలర్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ గత సంవత్సరం నల్లగొండ మున్సిపాలిటీ బడ్జెట్ 104 కోట్లు ఉంటే ఈ సంవత్సరం బడ్జెట్‌లో 784.86 లక్షల బడ్జెట్‌ను రూపొందించామని తెలిపారు. ఈ అంచనా బడ్జెట్ మున్సిపల్ చరిత్రలో పెద్ద బడ్జెట్ అని అభివర్ణించారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నల్లగొండ పట్టణం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అదరపు కలెక్టర్ ఖుష్బు గుప్తా మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేస్తూ భాగస్వాములు కావాలన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధికి పనులకు ప్రజా ప్రతినిధులు సహకరించి, ప్రజలకు తోడుపాటును అందించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణ చారి మాట్లాడుతూ పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆయా విభాగాల్లోని పన్నుల రుసుమును చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ రుసుములను తగ్గించాలన్నారు. పట్టణంలో ఉన్న మున్సిపల్ క్వార్టర్స్‌లను సరైన లబ్దిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభకు కదిలిన ఎర్రదండు



నకిరేకల్


నవతెలంగాణ-నకిరేకల్

హైదరాబాదులో జరిగే జన చైతన్య యాత్ర ముగింపు సభకు నకిరేకల్ నుండి సీపీఐ(ఎం) నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు దుర్గారావు, ఆదిమల్ల సుధీర్, బహు రోజు ఇందిరా, చెన్నబోయిన నాగమణి, పన్నాల శశికళ తదితరులు ఉన్నారు.



నాంపల్లి

నాంపల్లి :హైదరాబాదులో జరిగే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర ముగింపు సభకు బుధవారం నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు, నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. సభకు తరలి వెళ్లిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము వెంకటయ్య, ఎం. సత్తయ్య, ముఖేష్, రాములమ్మ, పార్వతమ్మ, మరియమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి :బీజేపీ మతోన్మాద విధివిధానాలకు వ్యతిరేకంగా ప్రజలకు వివరించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17న సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర నిర్వహించారు. 13 రోజులు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ బుధవారం హైదరాబాద్‌లో ఇందిర పార్క్ దగ్గర కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ధర్నా కు మండలం నుంచి సీపీఐ(ఎం) శ్రేణులు ఎర్ర దండుగా హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ , ఆమనగంటి ఐలయ్య, దండు రవి, పులిపెల్లి శంకర్‌రెడ్డి, పంగ బిక్షం, భగవంతరెడ్డి, దండు శంకర్, బొల్లెదు సైదులు, దండు నాగరాజు, ఆమనగంటి గోపినాథ్, అశోక్, మంద గోపాల్, పనసనబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టం నమోదు పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అకాల వర్షం, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా సర్వే నిర్వహించి నమోదు చేయాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి వ్యవసాయ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామాలు ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున పంట నష్టం వాటిలిందని, ప్రణాళికాబద్ధంగా గ్రామాల వారీగా సర్వే నిర్వహించి బాధపడే రైతులకు మనోధైర్యం కల్పించాలని కోరారు. పంట నష్టం సర్వేను నిర్వహించి నివేదిక ద్వారా పై అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరిగౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్, ఏఈఓలు ఎండీ. యాకత్ అలి, విష్ణువర్ధన్ రెడ్డి, శిరీష ఝాన్సీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-హాలియా

పదవ తరగతి విద్యార్థి జీవితంలో తొలిమెట్టని, విద్యార్థులు నిర్భయంగా ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి వట్టి కోటి హరీష్ పదవ తరగతి విద్యార్థులకు కావలసిన పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు తమ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎండీ. పాషా, పురం వెంకటయ్య, సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఈగల లింగయ్య, శ్రీనివాస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE
YADADRI BHUVANAGIRI DISTRICT:
AT : BHUVANAGIRI
O.S.NO. 46 OF 2020

BETWEEN
M/S A.L. NAGAR PLOT OWNERS WELFARE SOCIETY ....PLAINTIFF
AND
SRI DUBBA KISTAIAH & 15 OTHERS ....DEFENDANTS


TO
SRI R. LAXMAMMA. D/O DUBBA MUTHAIAH.W/O R. JANGAIAH, AGED ABOUT 72 YEARS, OCC: HOUSEHOLD,R/O H.NO.4-17, PILAIPALLY VILLAGE,POCHAMPALLY MANDAL, YADADRI-BHUVANAGIRI DISTRICT (DEFENDANT NO.8)

MADAM,
WHEREAS THE ABOVE NAMED PLAINTIFF HAS FILED THE ABOVE SUIT SEEKING DECLARATION AND PERPETUAL INJUNCTION IN RESPECT OF SUIT SCHEDULE PROPERTY I.E. THE LAND ADMEASURING AC. 38-22 GTS, IN SURVEY NOS 217 & 218 OF DESHMUKH VILLAGE, POCHAMPALLY MANDAL, YADADRI-BHUVANAGIRI DISTRICT THE HON'BLE COURT POSTED THE MATTER ON 28.04.2023 AT 10.30 A.M. FOR YOUR APPEARANCE.THERE FORE, YOU ARE REQUESTED TO APPEAR BEFORE THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, YADADRI-BHUVANAGIRI DISTRICT, AT BHUVANA GIRI ON 28.04.2023 AT 10-30 A.M. EITHER IN PERSON OR THROUGH COUNSEL DULY INSTRUCTED. OTHER WISE THE MATTER WILL BE HEARD AND DECIDED EXPARTE IN YOUR ABSENCE.

(BY ORDER OF THE COURT)
(V.RANGA REDDY)
ADVOCATE
HNO11-8-148 (PLOT NO.33 & 34) VIKAS NAGAR,SAROOMAGAR, HYDERABAD-500 035.TEL NO 24047387/9048079418
EMAIL VESKY97@GMAIL.COM
(COUNSEL FOR THE PLAINTIFF)

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి


- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించిన మాదిరిగానే రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు సైతం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ విషయమై బుధవారం ఆమె హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ దేవసేనలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావ్, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసమే పోషణ్ పక్వాడా కార్యక్రమం




- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పోషణ లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు చేస్తోందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ లెవెల్ కన్వర్జెన్సి సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్వాడా పేరుతో వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. పోషణ పక్షోత్సవాలు జిల్లాలో విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరక్టర్ సుభద్ర, పౌర సరఫరాల శాఖ డీఎం నాగేశ్వర రావు, సీపీఓ బాలశౌరి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతున్నదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన వడ్డెర కులస్థులు 50 కుటుంబాలు బుధవారం చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో బొంత చంద్రయ్య, బొంత శ్రీను, వరికుప్పల శ్రీను, గండికోట నర్సింహా, పల్లపు శేఖర్, బొంత కళ్యాణ్, ఉదయ్ కిరణ్, వెంకన్న యాదయ్య, లక్ష్మయ్య రాము, రాములమ్మ మహేష్ వెంకటేష్ గణేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్ మట్టిపల్లి వీరు కవిత, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్, చిట్యాల అశోక్, జనార్ధన్, ఉమేష్, రాజా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-నకిరేకల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలంగాణ ఉద్యమ నేత యానాల లింగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఇంటర్ పరీక్షలకు 14 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలో ని చిన్న నారాయణపురం గ్రామ శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో బుధవారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కెమిస్ట్రీ కామర్స్ పరీక్ష కు 14 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ టి రమ పేర్కొన్నారు. మొత్తం 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 235 మంది విద్యార్థులు హాజరు అయినట్లు ఆమె తెలిపారు.

నాయకుడిని కాదు... మీ సేవకుడిని

- అందుబాటులో ఉండి ఆపద తీరుస్తా
- సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకెళ్లాలి
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు




నవతెలంగాణ-మిర్యాలగూడ

నేను నాయకుడిని కాదని... మీ సేవకుడు అని..నిరంతరం అందుబాటులో ఉండి మీ కష్టాలు తీరుస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హామీ ఇచ్చారు. బుధవారం స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్లో మిర్యాలగూడ మండలం క్లస్టర్ 3 ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ల కాలంలో నియోజవర్గ అభివృద్ధి కృషి చేశానని చెప్పారు. గతంలో ఎవరు చేయని అభివృద్ధి తాను చేశానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు చైతన్య పరచాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర విద్యా సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని, కార్యకర్తలు కష్టపడి పనిచేసినప్పుడే నాయకులకు పదవులు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ డెవలప్మెంట్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ, మాజీ ఎంపీపీ పేలపోలు తిరుపతమ్మ, మండల నాయకులు చౌగాని భిక్షం, ఏడుకొండలు, నాగార్జున చారి, రాజయ్య, వెంకటరమణ చౌదరి, ఆకుమర్తి వెంకటేశ్వర్లు, బారెడ్డి అశోక్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు 'డబుల్ ఇండ్లు' పంపిణీ చేయాలి

- నాలుగో రోజుకు చేరిన యాత్ర



నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. హాత్ సే హాత్ జోడోయాత్ర బుధవారంతో నాలుగో రోజుకు చేరుకుంది. యాత్ర రావులపెంట, మొల్కపట్నం, మంగాపురం గ్రామాలలో సాగింది. మొల్కపట్నం గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం కట్టిన డబుల్ బెడ్ రూములు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోసపూరిత వాగ్దానాలతో కేసీఆర్ కాలం గడుపుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడు అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కర్నాకర్, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కట్ట కిరణ్మయికి డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

డాక్టర్ సబీనా హెరాల్డ్ పర్యవేక్షణలో 'ఆక్యుపేషనల్ స్ట్రెస్ అమాంగ్ సింగిల్ పేరెంట్స్- ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ప్రొఫెషన్స్' అనే అంశంపై పరిశోధనకుగాను కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల పరిశోధకురాలు, నల్లగొండ వాసి కట్ట కిరణ్మయికి బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో డాక్టరేట్ ప్రదానం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఒంటరి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి అంశాన్ని పరిశోధించినందుకు కాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపయుక్తమైన మరిన్ని పరిశోధనలు విశ్వవిద్యాలయం నుండి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, డాక్టర్ సబీనా హెరాల్డ్ పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి

నాగారం: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకున్నప్పుడే వారి గమ్యాన్ని నేరుగా చేరుకుంటారని ఎంఈఓ బాలునాయక్ అన్నారు బుధవారం మండలపరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్‌స్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.విద్యార్థులు ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి పరీక్షలు మంచిగా రాయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు యాకమల్లు, రాజేందర్, కార్తీక్, మానస, శ్రీనివాస్, వనిత,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గడ్డం వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇటీవల హైదరాబాద్ లకడికాపూల్‌లో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు.ఈ కమిటీ 2023 నుండి 2027 వరకు పని చేస్తుందన్నారు.వెంకటేశ్వర్లు ఎన్నిక పట్ల జిల్లా క్రీడాకారులు, జిల్లా వ్యాయామ, విద్యా ఉపాధ్యాయులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.





పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం విరాళం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని ఉయ్యాలవాడలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం కుంచమర్తి గ్రామానికి చెందిన స్థలం దాత షేక్‌మహ్మద్‌భేగం తన భర్త అయిన మన్సూర్‌అలీ పేరు మీదుగా 3.50 గుంటల స్థలాన్ని విరాళంగా ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యకు స్థలం ధ్రువీకరణపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు పిట్టలనర్సయ్య, ఉపసర్పంచులు గుండెఈశ్వర్,గొంద్ర యాదగిరి, తొట్లగంగమ్మ, మండల నాయకులు తొట్ల శ్రీను,వార్డుసభ్యులు బోడసైదులు, గుండె వరమేశ్, పిట్టల వెంకన్న, తెలుసురు సోమయ్య,బోడనర్సయ్య, దండుగల వీరయ్య పాల్గొన్నారు.



జన చైతన్య యాత్రకు తరలివెల్లిన సీపీఐ(ఎం)నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో జరుగుతున్న జనచైతన్య యాత్ర ముగింపు భారీ బహిరంగ సభకు తరలివెళ్లారు.తరలివెళ్ళిన వారిలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, ఎల్లాంల అవిలయ్య, వజ్జె సైదయ్య, వజ్జె వినయ్‌యాదవ్, సంపతి వెంకన్న, జాటోత్ సుధాకర్, రమావత్ వెంకన్న, రమావత్ రాములు,మర్రి సైదులు, పనసభద్రయ్య,వీరయ్య పాల్గొన్నారు.



పశువుల దాణా పంటల సాగు లాభదాయకం

నవతెలంగాణ-గరిడేపల్లి

పాడి పశువుల పోషణ, మేకల పెంపకాన్ని చేపడుతున్న రైతులు పశువుల దాణకు ఉపయోగించే పంటలను సాగు చేయడం ద్వారా మేపు ఖర్చు తగ్గి పాల ఉత్పత్తి పెరగడంతో పాటు అధిక లాభాలు ఆర్జించవచ్చని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇన్‌చార్జి లవకుమార్ అన్నారు.మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పశుగ్రాస పంటల సాగుపై రైతులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు.పశు పోషణలో మేత ఖర్చు 70 శాతం ఉంటుందన్నారు.పశుగ్రాస పంటల సాగు ద్వారా పచ్చి మేతను పశువులకు దాణాగా ఇచ్చినప్పుడు సులభంగా తింటాయని, అధిక పోషక విలువలు కలిగి, రుచికరంగా ఉండటం వలన సులభంగా జీర్ణం అవుతాయన్నారు.భూమి లేని వారు తక్కువ నీటితో హైడ్రోఫోనిక్ విధానంలో పశుగ్రాసాలను సాగు చేసుకోవడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సుగంధి, ఏ నరేష్, వివిధ గ్రామాలకు చెందిన 32 మంది రైతులు, యువత పాల్గొన్నారు.



డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని పెదనెమిల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని డీఎంహెచ్‌ఓ కోటాచలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాతి రామస్వామి, డాక్టర్ చంద్రశేఖర్ మండల వైద్యాధికారి ఆశ్రిత, కంటి వెలుగు కార్యక్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని తహసీల్దార్ సరిత,ఎంపీడీఓ శంకరయ్య సూచించారు.బుధవారం స్థానిక టౌన్‌హాల్‌లో ఐసీడీఎస్,నేరేడుచర్ల అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మీ, ఎంపీఓ విజయకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజరు యశోధ, పోషణఅభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు సుమతి, పాపమ్మ, శాంతి పాల్గొన్నారు.

ప్రచారజాతాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మార్చి 31 నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జిల్లావ్యాప్తంగా చలో ఢిల్లీ విజయవంతం కోసం జరిగే ప్రచారజాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేక పోయిందన్నారు.ఏడాదికి కోటి ఉద్యోగాలని ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారని, నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్ద నోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెర లేపిందని విమర్శించారు. అనేక దశాబ్దాల పాటు గ్రామీణ పేదలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసే భాగంగా ప్రతి ఏటా బడ్జెట్‌లో నిధుల్ని పెద్దఎత్తున తగ్గిస్తున్నదన్నారు.ఈ ప్రభుత్వానికి నిలదీయడం కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లిసైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రజిత, కందాల శంకర్‌రెడ్డి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మీ పాల్గొన్నారు.

సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-మద్దిరాల



రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమపథకాలు దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,రైతుబంధు జిల్లా సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా అనేక సంక్షేమ పథకాల అమలవుతున్నాయన్నారు.రాష్ట్రం అని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతు బీమా, రైతుబంధు, రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.10వేలు, మహిళలకు కల్యాణలక్ష్మీ,ఒంటరి మహిళకు ఆసరా పెన్షన్, కేసీఆర్ కిట్టు, మిషన్ భగీరథ నీళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీటితో పాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణమాత్రమేనన్నారు.మద్దిరాల నూతన మండలాన్ని ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో ఈ అభివృద్ధి చేశానన్నారు.మళ్లీ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, మహిళలు బతుకమ్మలతో, బోనాలతో, కోలాటాలు, డప్పు దరువుల సందడితో, పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర, వెంకన్న, జెడ్పీటీసీ కన్నా సూరంభవీరన్నగౌడ్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల ఉప్పలయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లాకమిటీ సభ్యులు మల్లు కపోతంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహ, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, తుంగతుర్తి మార్కెట్ మాజీ వైస్‌చైర్మెన్ కోడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీచైర్మెన్ లక్ష్మమ్మకు సన్మానం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇటీవల నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తల్లి దొంతగాని లక్ష్మమ్మను బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి దేవస్థానంలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు,బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి బెల్లంకొండ అమర్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని హుజూర్‌నగర్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్‌కుగాను మున్సిపల్ చైర్మెన్‌గా నేడు తన భార్య పద్మ కౌన్సిలర్‌గాను అదేవిధంగా తన తల్లి దొంతగాని లక్ష్మమ్మను మార్కెట్‌చైర్మెన్‌గా ఎదిగేవిధంగా కృషి చేసిన దొంతగాని శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల చెందిన గౌడ సంఘం నాయకులు బెల్లంకొండ రామజోగి, కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ,ఉమ్మడి నల్లగొండ జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్, ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకుడు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు ఎరగాని నాగన్న గౌడ్,నాయకులు దొంతగాని సత్యనారాయణ,తండు సాయిరాంగౌడ్, పండ్ల హుస్సేన్,పులిగోవింద్, దొంతగాని రమేశ్, కుక్కడకు నర్సింహారావు, బెల్లంకొండ ఉపేందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పండ్ల నాగరాజు, కోల మట్టయ్య, కోలా శ్రీనివాస్, కాకి శ్రీనివాస్,బత్తిని మల్లయ్య, రామకృష్ణ,ఎలక వెంకటేశ్వర్లు,బెల్లంకొండ శ్రీను పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా సూర్యాపేట వాసి ఎంపిక

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ ఫరీద్, తమీనా సుల్తానా దంపతుల కూతురు మహ్మద్ ఫరిహాఅహ్మద్ ఇటీవల ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర జూనియర్ సివిల్‌జడ్జి పరీక్షా ఫలితాలలో ఎంపికైంది.ఆమె ఇంటికి రావడంతో తల్లిదండ్రులు, బంధువులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మౌలానా అత్తహార్‌సాబ్ ఆధ్వర్యంలో హఫీజ్ ఖలీల్‌అహ్మద్,మర్కజ్ మజీద్ అధ్యక్షులు గయసుద్దీన్‌లు మహ్మద్ ఫరిహాఅహ్మద్‌ను ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆమె ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆమె ఎంపిక ముస్లిం సమాజానికి, జిల్లాకు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.

లింగారావు సేవలు మరువలేనివి

నవతెలంగాణ-కోదాడరూరల్



శెట్టి లింగారావు సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని కూచిపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ శెట్టి లింగారావు వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.గ్రామానికి మూడుసార్లు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, గ్రామఅభివృద్ధికి తన వంతు కృషి చేశాడని తెలిపారు.అనంతరం పులిహోర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, కూచిపూడితండా సర్పంచ్ సైదా, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, పూర్ణ, శేషయ్య, రామకృష్ణ, అబ్దుల్‌నబీ పాల్గొన్నారు.

నేరేడుచర్ల మున్సిపాలిటీ బడ్జెట్ ఆదాయం రూ.19.71 కోట్లు

- మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు

నవతెలంగాణ-నేరేడుచర్ల



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ బడ్జెట్ ఆదాయం రూ.19.71 కోట్లు అని మున్సిపల్ చైర్మెన్ చందమళ్ల జయబాబు అన్నారు.బుధవారం స్థానిక పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ బడ్జెట్‌పై కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలిక సొంత ఆదాయం రూ. 3.80 కోట్లు, ప్రభుత్వం నుంచి రూ.15.30 కోట్లు వచ్చినట్లు తెలిపారు. దీనిలో ఆస్తి పన్ను ద్వారా రూ. 1.56 కోట్లు, పన్నేతర నిధుల ద్వారా రూ. 34 లక్షలు, టౌన్ ప్లానింగ్ ద్వారా రూ. 1.54 కోట్లు, ఇంజనీరింగ్ సెక్షన్ ద్వారా రూ. 27లక్షలు, డిపాజిట్ రుణాల ద్వారా రూ. 3లక్షలు, పారిశుధ్య విభాగం ద్వారా రూ.9లక్షలు అన్నారు.ప్రభుత్వ గ్రాంట్ల కింద 2023-24 సంవత్సరానికి రూ. 19.71 కోట్లు ఖర్చుగా అంచనా వేసినట్లు తెలిపారు.సిబ్బంది జీతాలు రూ. 1.17 కోట్లు, పారిశుధ్యానికి రూ. 89 లక్షలు, విద్యుత్ చార్జీలు కింద రూ. 41 లక్షలు, లోన్ల క్రింద, హరితహారం 10శాతం నిధుల క్రింద రూ. 48లక్షలు, పరిపాలన, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ క్రింద రూ. 80లక్షలు, విలీన ప్రాంతాలు, స్లమ్స్, మైనార్టీలకు రూ. 8లక్షలు, వివిధ అభివృద్ధి పనుల కింద రూ. 15,88 కోట్లు, మొతం మీద మున్సిపల్ వ్యయాల క్రింద రూ. 19.71 కోట్లు అంచనా వేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు పార్టీ

నవతెలంగాణ-చిలుకూరు



మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖలీల్, దస్తగిరి, రాంరెడ్డి, పీపీ, శైలజ, నిర్మల పాల్గొన్నారు.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం,గోదాం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మేళ్లచెర్వు

మండలంలోని కందిబండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం నూతన భవనం, గోదాములను హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిబండ గ్రామంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం భవనం, గోదాంను నిర్మించుకోవడం సంతోషకరమన్నారు.గత ప్రభుత్వాల కాలంలో చాలా ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలు మూతపడ్డాయన్నారు.తెలంగాణ సాధించుకున్నాక బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పీఏసీఎస్‌లకు మహర్దశ వచ్చిందన్నారు.రైతే రాజుగా రైతుల రాష్ట్రంగా, రైతుల ప్రభుత్వంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ప్రక్క రాష్ట్రాలే కాకుండా పక్క దేశాలు కూడా మన తెలంగాణ వైపు చూస్తున్నాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న రైతుబీమా, రైతుబంధు పథకాలను ప్రపంచమంతా కొనియాడుతుందని తెలిపారు. రైతు రుణాలందించడంలో కూడా తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు.మేళ్ళచెర్వు మండలంలో సీసీరోడ్లు, డ్రయినేజీలు ఏర్పాటుచేశామన్నారు.గత పాలకులు నిర్మించిన లిఫ్టులు ఒకటి రెండేండ్లకు మించి పనిచేయలేదని కానీ తెలంగాణ ప్రభుత్వం కొత్తగా లిఫ్టులు మంజూరు చేసిందని, దానితో చివరి ఆయకట్టు వరకు నీరు చేరుతుందని తెలిపారు.ఎమ్మెస్పీ పథకం ద్వారా నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో రూ.72 లక్షల వ్యయంతో 750 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మించుకున్నామన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ డైరెక్టర్లు వేగులూరి రంగాచారి, దొండపాటి అప్పిరెడ్డి, ఎన్‌డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మెన్ పత్తిపాటి రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కన్నెబోయిన లావణ్యశ్రీనివాస్, పీఏసీఎస్ సీఈఓ బాలెబోయిన పవన్‌కల్యాణ్, ఎంపీపీ కొట్టే పద్మసైదేశ్వరరావు, జెడ్పీటీసీ శాగంరెడ్డి, పద్మగోవిందరెడ్డి, ఇమ్రాన్, గాయం గోపిరెడ్డి, పుష్ప కృష్ణారెడ్డి, బొల్లేపల్లి అంజయ్య, తోట వెంకటనారాయణ, పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆత్మీయసమ్మేళనాలతో బంధం బలపడుతుంది

నవతెలంగాణ-మోతె

బీఆర్ఎస్ చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తలకు, ప్రజలకు, నాయకులకు మధ్య బంధం బలపడుతుందని రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, జిల్లా పరిశీలకులు మెట్టు శ్రీనివాస్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని సిరికొండ గ్రామంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అధ్యక్షతన మండల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు.బీఆర్ఎస్ ఏర్పడిన ఎనిమిదేండ్లకాలంలో ప్రజల కష్టనష్టాలు పోయి సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారన్నారు.గతంలో రైతులకు వ్యవసాయ పెట్టుబడులు లేక దళారుల చేతుల్లో దగపడే వారన్నారు.కేసీఆర్ ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం ఎకరానికి సంవత్సరానికి రూ.10,000 పెట్టుబడిగా సాయం అందించి రైతులను ఆదుకుంటుందన్నారు.కేసీఆర్ ఒక మేనమామగా ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందజేసి రుణం తీర్చుకుంటున్నారన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు శీలంసైదులు, ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మెన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు పోనుగోటి నర్సింహారావు,ఎంపీటీసీలఫోరం మండలఅధ్యక్షులు కాంపాటివెంకన్న మాజీ జెడ్పీటీసీ శీలం ఉమా,మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని క్యాబినెట్ నుంచి తొలగించాలి

కోదాడరూరల్ : రాష్ట్ర మంత్రి అయి ఉండి రైతులను దున్నపోతులతో పోల్చడం ఏంటని, మల్లారెడ్డిని క్యాబినెట్ నుండి వెంటనే తొలగించాలని, రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో నిర్వహించిన కౌలు రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ వెంటనే జోక్యం చేసుకొని మంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో, గత ప్రభుత్వంలో పాలకులు రైతులను దుర్భాషలాడిన వారంతా కనుమరుగయ్యారన్నారు.యావత్ తెలంగాణ రైతంగానికి మంత్రి మల్లారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో మల్లారెడ్డిని ఇంటికే పరిమితం చేయాలని తెలంగాణ కౌలు రైతుసంఘం తీర్మానం చేస్తూ తెలంగాణవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ రైతుల సంఘం ఉపాధ్యక్షుడు కందగట్ల సైదులు, రైతులు కనకయ్య,పవన్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.





లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య ఎస్వీడీజీ 2 ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రంలోని నిత్యరిహబిలిటేషన్ కేంద్రంలో మహిళకు ఉచిత ఫిజియోథెరపీ నిర్వహించారు.అనంతరం విద్యార్థినికి పరీక్షాప్యాడ్, పెన్నును ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్ర య్యగౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT : NALGONDA

O.S No. 49 OF 2019


Between :
ICICI BANK LIMITED
...Plaintif

AND

Pampari Krishna Murthy
S/o. P. Pochaiah, H.No. 5-100,
Vill. and Post Anneparthy
Nalgonda Mandal and District.
... Defendent

Please take Notice that the above OS No. 49 OF 2019 is stand posted to 12.04.2023 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. If you fail to appear, then the matter will be heard in your absence.

By Order of the Court
B. Praveen Kumar.
Advocate
9618131713



పరీక్షా ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ - రాజాపేట



మండలంలోని పాముకుంట గ్రామంలోజై భీం ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ ,పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు వెంకటాపురం అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి స్టేట్ లెవల్‌లో స్కూల్‌కు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ, యూత్ సభ్యులు ప్రకాష్, అంబేద్కర్, సన్ని, మోజేష్, శేకర్, నవీన్, ప్రకాష్, విద్యా కమిటీ చైర్మెన్ మంజుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో బుధవారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు జి.వెంకటేశ్వర్లు, సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

గుడి కంటే.. బడి గొప్పది

- విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- డబ్బు ముఖ్యం కాదు... పదిమందికి ఉపయోగపడటం ముఖ్యం
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట

ప్రతి గ్రామంలోనూ గుడి కంటే... బడి గొప్పదని, బడి విజ్ఞానాన్ని, ఉన్నతమైన జీవితాన్ని అందిస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహ చారి - పావని దంపతులు రూ.4 లక్షలతో కూరెళ్ళ అంజయ్య జ్ఞాపకార్థం నిర్మించిన సభా వేదికను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ఎంతగానో ఉపయోగపడే ఒక కళావేదికను కూరెళ్ళ అంజయ్య -కమలమ్మ పేరుతో కూరెళ్ళ నరసింహ చారి నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలని, దానిని కాపాడుకోవడం కోసం పోరాటాలకు కూడా సిద్ధంగా ఉండాలన్నారు. అందరూ ఎదగాలి అందులో నేనుండాలి అని నినాదానంకు కట్టుబడి గ్రామ అభివృద్ధిలో పాలుపంచు కోవాలన్నారు. భారత రాజ్యాంగం నిర్దేశించిన దాని ప్రకారం అసమానతలు లేని సమాజం ఏర్పడాలన్నారు. ఆర్థిక అసమానతలు, విద్య అసమానతలు ఉండరాదు అన్నారు. ప్రభుత్వ బడులలో చదువుకుంటే ఎలాంటి అసమానతలు ఉండవని. ఉన్నవాడు, లేనివాడు అందరూ ఒకే దగ్గర కూర్చొని చదువుకుంటారన్నారు. చదువు కొనుక్కొని చదువుకుంటే సమాజంలో అసమానతలు మరింతగా బలపడతాయని తెలిపారు. అందుకే ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని అని తెలిపారు. నరసింహ చారి -పావని దంపతులు అందరికీ ఉపయోగపడేలా ఒక సభా వేదిక నిర్మించడం అభినందనీయమన్నారు.

డబ్బు ముఖ్యం కాదు... పదిమందికి ఉపయోగపడటం ముఖ్యం
ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

డబ్బులు సంపాదించడం ముఖ్యం కాదని ఆ డబ్బుల్లో పదిమందికి ఉపయోగపడేలా పనులు చేసి సహకారం అందించాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.4 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహ చారి తన తండ్రి కూరెళ్ళ అంజయ్య జ్ఞాపకార్థం కూరెళ్ళ అంజయ్య కమలమ్మల పేరుతో నరసింహ చారి- పావని లు నిర్మించిన సభ వేదికను ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. వెల్లంకి గ్రామం



అన్ని రంగాలలో అందరి సహకారంతో శరవేగంగా ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ం. మంచి అలవాట్లను అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. సభా వేదికను కూరెళ్ల నరసింహాచారి- పావని నిర్మించడం అభినందనీయమని వారిని శాల్వాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, ఎంఈఓ శ్రీధర్, గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, ఎస్ఎంసి చైర్మెన్ జినుక రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, మాజీ ఎంపిటిసి బర్ల బాబురావు, తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికను రద్దు చేయాలి

- వార్డుల వారీగా ప్రజల సమక్షంలో ఎంపిక నిర్వహించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక రద్దుచేసి, వార్డుల వారిగా ప్రజల సమక్షంలో సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఎంపిక విధానం సరికాదని కోరుతూ భువనగిరి పట్టణ ప్రజలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రజలు కలెక్టరేట్ గేటు బయట వరంగల్ హైదరాబాద్ పాత జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానం కాకుండా, ఆఫ్ లైన్ లో ప్రజల సమక్షంలో అర్హులకు ఇండ్లు ఇవ్వాలని, అందుకు వార్డుల వారిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కోరారు. నాలుగు గోడల మధ్య డ్రా సిస్టంతో ఎంపిక చేయడం విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, తంగెలపల్లి శ్రీవాణి, మాయ దశరథ, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షులు అవతార్, ఊదరి సతీష్ యాదవ్, రత్నపురం బలరాం, జనగాం నరసింహ చారి, బీసు కుంట్ల సత్యనారాయణ, సీపీఐ నాయకులు ఎండి. ఇమ్రాన్,ఎడమ పవన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య పలువురు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డబుల్ బెడ్ రూమ్ ఎంపిక వద్ద నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి వారిని వెంటనే భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సమస్యలు పరిష్కరించాలని సర్పంచిని ప్రశ్నించిన గ్రామస్తులు

నవతెలంగాణ- వలిగొండ



సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టి నాలుగేండ్లు పూర్తయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచటంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని 'ప్రజలు తన వద్దకు రావద్దని తానే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తానని హామీ తుంగలో తొక్కినట్లు బుధవారం జరిగిన గ్రామసభలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ నాయకులు కూర శ్రీనివాస్ నిలదీశారు ఎండాకాలం వచ్చినప్పటికీ మంచినీటి సమస్య పరిష్కారానికి ఏమాత్రం ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల ఒకటో వార్డు రెండవ వార్డు ఐదో వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ వార్డు ప్రజలు నిలదీశారు. ఎమ్మెన్నార్ ఈజీఎస్ పనుల కింద పట్టణంలో సీసీ రోడ్లు అసంపూర్తిగా వదిలేసిన అన్నిటిని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఏడవ ఎనిమిదవ పదవ వార్డుల్లో డ్రెయినేజీలు నిర్మించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వకముందే మెగా గ్యాస్ కంపెనీ పట్టణ కేంద్రంలో పైప్లైన్ పనులు గ్యాస్ కనెక్షన్లు సీసీ రోడ్లు ధ్వంసం చేసి నాసిరకం పనులు చేసినప్పటికీ పాలకవర్గం స్పందించలేదని సీపీఐ(ఎం) నాయకులు ఆరోపించారు. మడిగల బకాయిలు రూ లక్షల్లో ఎగ్గొట్టిన పాలకవర్గం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నదని ఆరోపించారు ఒక వెంచర్లో గ్రామపంచాయతీకి వదిలిన ఖాళీ స్థలాన్ని అమ్మివేసినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆ వెంచర్ లో ఎర్రజెండాలు పాతుతామని తెలిపారు గ్రామపంచాయతీ స్థానిక ఆదాయాలలో చూపించిన ఖర్చుల్లో భారీ అవకతవకలు ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ నీళ్ల ట్యాంకర్ సీసీ రోడ్లకు నీళ్లు పోసేందుకు ఏ స్థాయి అధికారి అనుమతి పొందారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామసభ సర్పంచ్ బొల్ల లలిత అధ్యక్షతన జరిగిన సభలో ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీలు యశోద ,భాగ్యమ్మ, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ చైర్మెన్ లక్ష్మీనరసింహారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ చైర్మెన్‌గా గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ గా దిండి బాలాజీ, కోశాధికారిగా దేవనక అంజయ్య, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యునిగా రావుల మహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి డీఆర్‌డీఓ ఉపేందర్ రెడ్డి బుధవారం ప్రకటించారు. మేనేజింగ్ కమిటీసభ్యులుగాగా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, కొడారి వెంకటేశం, మంచి కంటి రమేష్ ,మహమ్మద్ ఖలీల్ ,సోమా నరసింహ చారి, బొక్క రాంబాయి, షేక్ అమిత్ భాష, జంపాల అంజయ్య, పన్నాల శ్రీనివాసుల రెడ్డి, పీసరు శంకర్ రెడ్డి, జి.బిక్షమయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్రం నుంచి విజయ్ కుమార్ పరిశీలకులుగా హాజరైనారు వారి సమక్షంలో ఎంపికైన 15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

జర్నలిస్ట్ ఖుర్షీద్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మండల కేంద్రంలో బుధవారం రహదారి బంగ్లాలో జాతీయ ఎక్సీలెన్స్ అవార్డును అందుకున్న, సీనియర్ జర్నలిస్ట్ ఖుర్షీద్ పాషాకు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎండి .జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండల కేంద్రానికి చెందిన నమిలే విజయ్ కొంతకాలంగా అనారోగ్యంతో మృతిచెందాడు. బుధశారం మృతుని కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంధిల భాస్కర్, రేగు సిద్దులు ,కాకర్ల ఉపేందర్, మాడిశెట్టి సత్యనారాయణ, సందెల నవీన్ కుమార్ ,ఊట్కూరు సతీష్ ,జాంగిర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై షీటీం అవగాహన

నవతెలంగాణ -తుర్కపల్లి



మండలంలోని రాంపూర్ మోడల్ స్కూల్లో షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పై అవగహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు..సైబర్ నేరాలకు గురికావొద్దని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఎస్సై రాఘవేందర్ గౌడ్,షీటీం హెడ్ కానిస్టేబుల్ అనిల్,హుమెన్ పోలీస్ పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన బాకీ రా మల్లయ్య పాడి గేదే అనారోగ్యంతో మృతి చెందగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.60వేల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరు కాగా బుధవారం రైతుకు చైర్మెన్ మొగలగాని మల్లేశం, వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నాగరాజు, బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, డైరెక్టర్లు మారుపెల్లి బిక్షపతి ,కూల సిద్దులు, అరె మల్లేష్ ,మాజీ వైస్ ఎంపీపీ కె.కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- ఆలేరురూరల్



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కల్లుగీత కార్మికుడు జారీ కిందపడడంతో తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని గొలనుకొండ గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గొలనుకొండ గ్రామానికి చెందిన కలుగీత కార్మికుడు మరియాల సత్తయ్య మంగళవారం సాయంత్రం కల్లుగీసేందుకు తాటిచెట్టు ఎక్కడానికి ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడటంతో సత్తయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ ప్రాణానికి ఏమి ప్రమాదం లేదని తెలిపారు.

పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



జిల్లాలో ఏర్పాటు చేసిన 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9061 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నందున పరీక్షా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఏప్రిల్ 3 నుండి నిర్వహించనున్న పదోపరీక్షల నిర్వహణపై బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ ,, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ జిల్లాఅధికారులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్ష తరువాత ఇంటికి చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, విద్యుత్ చార్జీలతో సంబంధం లేకుండా పరీక్షా కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు ముందుగానే పరీక్షా కేంద్రాలను పరిశీలించి తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి కే. నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనాథ్, ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, పోస్టల్ అధికారి భూమయ్య, విద్యాశాఖ పరీక్షల సహాయ కమిషనర్ కృష్ణారెడ్డి, సెక్టోరియల్ అధికారి ఆండాలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం చూడాలి
కలెక్టర్ పమేలా సత్పతి

బుధవారం బోధన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెరిగేలా చూడాలని జిల్లా కలక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా 4, 5 తరగతుల వారితో తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను బిగ్గరగా చదివించారు. పిల్లలు బాగా చదవడం పట్ల మెచ్చుకొని చదవడంలో ఇంకా మెరుగుపడాలన్నారు. విద్యార్థులు ఉచ్చారణా దోషాలు లేకుండా చదివేలా చూడాలని, తప్పులను పరిశీలించి సవరించాలని, ఇంగ్లీషు లాంగ్వేజీ జాగ్రత్తలను విపులంగా తెలుపాలని, కొన్ని పదాలను ప్రాక్టీస్ చేయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న కు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారుల పెరుగుదల, పోషణ పట్ల శుక్రవారం సభలు, గృహ సందర్శనల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.పిల్లల బరువు, పెరుగుదల రిజిష్టర్లను పరిశీలించారు. పిల్లల బరువు ఎత్తులను ప్రతినెలా రికార్డు చేయాలని, వారి తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని, మెనూ ప్రకారం సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఆమె వెంట మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

5నచలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయండి

- ఆలిండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నరసింహ

నవతెలంగాణ -భువనగిరి రూరల్



కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ, మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించి, కరపత్రం విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 9 ఏళ్ళుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను, రైతు, వ్యవసాయ కూలీల, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి, పనిదినాలు 200 రోజులకు పెంచి, రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏదునూరి మల్లేశం, కొండాపురం యాదగిరి, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, ఉపాధి హామీ కార్మికులు గంగనబోయిన లక్ష్మి , బొల్లెపల్లి భారతమ్మ , ముచ్చపతి జంగమ్మ, బొమ్మాల మల్లమ్మ, గుంజ బుచ్చమ్మ , నీల ఊర్మిళ , బొల్లెపల్లి నర్సమ్మ , బొల్లెపల్లి విజయమ్మ , దొడ్డి లలిత, ఏదునూరి పద్మ , ఏదునూరి పున్నమ్మ , నానపురం అర్చన , ఏదునూరి సిద్దమ్మ వీరమని, యశోద పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా, నాణ్యత ప్రమాణాలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక విషయంలో, కొంతమంది రాజకీయ స్వప్రయోజనాల కోసం ,అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పట్టణ అధికార ప్రతినిధి ముదిగొండ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలేరు పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక విషయంలో కొంతమంది వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు సత్య దూరమైనటువంటి విషయాలని పేర్కొన్నారు. వారి ఆరోపణలు కేవలం రాజకీయ కోణంలోనే చూడాలని అభిప్రాయపడ్డారు. లాటరీ విధానంలో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగినట్లయితే ,ప్రభుత్వం తరఫున ఏ విధమైన న్యాయం చేయాలో,ఆలోచన చేయాలి అని, సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ , శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

2నబీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఆలేరురూరల్



ఏప్రిల్ 2న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో నిర్వహిస్తున్నామని పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ తెలిపారు.. బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమేశ్వర టెంపుల్ ఆవరణంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం 10 గంటలకు సోమిరెడ్డి గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి కొలనుపాక ,రాఘవపురం, గుండ్ల గూడెం, కంది గడ్డ తండా, శివరాల్ తండా తో పాటు ఆలేరు టౌన్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు ,పార్టీ సీనియర్ నాయకులు దూసరి గణేష్ ,మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజును కలిసిన ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం హైదరాబాద్ ఎర్ర మంజిల్ కాలనీలో గల రాష్ట్ర రోడ్లు రవాణా శాఖ ముఖ్య కార్యాలయంలో బుధవారం రహదారులు భవనముల శాఖ,ముఖ్య కార్యదర్శి, శ్రీనివాసరాజు ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ వరంగల్ రహదారిపై ఎన్‌హెచ్ 163 వంగపల్లి - మోటకొండూరు రోడ్డు వద్ద అండర్ పాస్ బ్రిడ్జ్ పనులను త్వరగా టెండర్లు పిలవాలని, త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పూజ ప్రసాదం లడ్డూను అందజేశారు.

పట్టణ బస్టాండ్‌ను యథావిధిగా కొనసాగించాలని మంత్రికి వినతి


నవతెలంగాణ- యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట ప్రజలకు, భక్తులకు సౌకర్యంగా ఉన్న పట్టణ బస్టాండ్‌ను యథావిధిగా కొనసాగించాలని బుధవారం మాజీ శాసనసభ్యులు, సీపీఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్ రెడ్డి నాయకత్వం లో అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ కాటబత్తిని ఆంజనేయులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, బీజేపీ పట్టణ అధ్యక్షులు భువనగిరి శ్యామ్ సుందర్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పెరబోయిన మహేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు సతీష్ రాజ్,జేఏసీ నాయకులు బండి అనిల్ కుమార్ .తదిరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం విఘ్నేశ్వరస్వామి పూజ, స్వస్తివచనం, దీక్షధారణ, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం-లత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, కోరగోని లింగస్వామి, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, దేవస్థానం మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎంఎస్.గౌడ్, ఉప్పల కుసుమకృష్ణ, జక్కర్తి శేఖర్, బొబ్బిళ్ల మురళి, ఉష్కాగుల రమేశ్, కామిశెట్టి భాస్కర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్, కాసుల వెంకటేశ్‌గౌడ్, దాడి సురేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలు, కొసనం రాంరెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, వర్కాల రవిగౌడ్, గుజ్జుల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గ్యాదపాక నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి వారికి ప్రగడ సానుభూతి తెలిపి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మాజీ పాల సెంటర్ చైర్మెన్ దశరథ ,మాజీ సర్పంచ్ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రా పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం డబుల్ బెడ్ రూం ఇండ్లఎంపిక డ్రా పద్దతి ద్వారా ఎంపిక చేశారు. మున్సిపాలి పరిధిలోని 35 వార్డులకు సంబంధించిన 4,000 వరకు దరఖాస్తులు రాగా అందులో నుంచి వికలాంగుల కోట కింద 75 దరఖాస్తులు చేసుకోగా 22 మందికి ఎంపిక చేసి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేశారు. ఎస్టీ రిజర్వేషన్ కోటాలో 25 మంది దరఖాస్తు చేసుకోగా 25 నందిని ఎంపిక చేశారు. మైనార్టీ రిజర్వేషన్ కోటాలో మొత్తం 457 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో నుంచి 53 మందిని మాత్రమే ఎంపిక చేశారు. ఎస్సీ రిజర్వేషన్ కోటాలో 331 మంది దరఖాస్తు చేసుకోగా అందులో నుంచి 75 మందిని మాత్రమే డ్రా పద్ధతిలో ఎంపిక చేసి డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని మొత్తం 175 ఇండ్లను చేశారు. మొత్తం 444 డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 24 ఇండ్లను రిజర్వులో పెట్టారు. 175 పోను మిగిలిన 245 అర్హులకు గానూ వార్డుకు ఏడు మంది చొప్పున బీసీ, ఓసీల నుంచి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భూపాల్ రెడ్డి, తహసీల్దార్ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఏన బోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, 35 వార్డుల కౌన్సిలర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్‌కు పరామర్శ

నవతెలంగాణ -రాజాపేట

మండల పరిధిలోని కుర్రారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బూరుగు రమేష్ గౌడ్‌కు ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం కుర్రారం గ్రామంలోని రమేష్ గౌడ్ ని కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు జూకంటి బాలస్వామి, బీసీ యువజన సంఘం మండల నాయకులు రావుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం మోపుతున్న ప్రభుత్వం'

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రశ్నించే గొంతుకలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని వైఎస్సార్ టీపీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బుధవారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల్ని కాలరాస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలమ్మ, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తుంటే ,కేసీఆర్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం మోపుతు నియంత పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ఉస్మానియా హాస్పత్రి పరిశీలనకు వెళుతున్న పార్టీ అధినేత్రి షర్మిలమ్మను అరెస్ట్ చేయడం, అప్రజా స్వామికమన్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపల్లి ప్రసాద్, షేక్ జనిమియా, రగాళ్ళ విజయ్ పురుషోత్తం, ధీరజ్, విష్ణు, నవీన్ పాల్గొన్నారు.

ఎడ్ల మాధవి మృతి బాధాకరం

-ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఎడ్ల మాధవి అనారోగ్యంతో బుధవారం మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాధవి మరణించడం బాధాకరమన్నారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, పోషబోయిన మల్లేశం, కంభంపాటి శ్రీనివాస్, ఎడ్ల సురేందర్ రెడ్డి, కర్రె రమేష్, ఎడ్ల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కైలాసపురం రేణుక మాత ఆలయంలో ప్రత్యేక పూజలు


నవ తెలంగాణ- ఆలేరు టౌన్

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుభకృతి నామ సంవత్సరం చైత్రమాస సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, వాసవి బసవ లింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వామి డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి నిర్వహించారు. బర్ల శ్రీశైలం శ్రీలత అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పించారు, కళ్లెం అంజయ్య గౌడ్ లావణ్య అమ్మవారికి చీరసారె సమర్పించడం జరిగింది. కొంగరికలన్ గౌడ సంఘం నాయకులు నీళ్ల వెంకటేష్ గౌడ్ రత్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరి ప్రభాకర్ శ్రీ లత, డా.ఆర్.కే శ్రీనివాస్, గడ్డం పరశురాం, నాయని సతీష్, ఎల్ల గౌడ్, రేణిగుంట గ్రామం చంద్రయ్య పద్మావతి మల్లేశం, సిద్ధులు కళావతి, బర్ల సిద్దిరాములు కమలమ్మ అయిల సిద్ధులు రాములమ్మ సారాజిపేట ఎర్ర శ్రీశైలం రజిత మల్లాపురం జి వెంకటేశం కళావతి జనగాం, చిలుక బాబు కల్పన, జోగులాంబ జిల్లా జల్లాపురం వాసి ఆర్యవైశ్య నాయకులు ఇట్యాల సుబయ్య, శిగ మనోరంజన్ గౌడ్ నిత్య, శిగ రఘు రంజన్ గౌడ్ లక్షిత, శిగ జంగమ్మ, తదితరులు భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండా గ్రామ ప్రజలు చేస్తున్న ఆందోళన బుధవారం 14వ రోజు కొనసాగింది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ , ఇళ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారం తోపాటు దాతరపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని 294 సర్వే నెంబర్ లో లేఅవుట్ చేసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయితీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



వీడ్కోలు వేడుకలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామ పరిధిలో గల దివ్యబాల విద్యాలయంలో స్వపరిపాలనా దినోత్సవం, వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గౌరవ అతిథిగా పాఠశాల వ్యవస్థాపకులు రెవ (ఫాదర్) రాజులు పాల్గొని మాట్లాడుతూ ఈ నాటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలుగా, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కాట చిన్నప్ప, ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఉపాధ్యాయులు జ్యోతి, ప్రభాకర్, రమేష్, నరేష్, శ్రీనివాస్, సుందరి, కుమారస్వామి, దాస్, శౌరీలు, మోక్ష, జ్యోతి ప్రకాష్, అలివేలు, శ్రుతి, రమాదేవిలు పాల్గొన్నారు.

టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలకేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్.డి.హన్నూబాయి ఆధ్వర్యంలో టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లు పంపిణీచేశారు. ఎన్‌టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శి ఎమ్.డి.వహీద్, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, తడక కోటేశ్వర్, సుంకరి జంగయ్యగౌడ్, కొయ్యడ నర్సింహా పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం గ్రామ శాఖ అధ్యక్షుడు కొంత సిద్దార్థ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కట్టూరి పాపయ్య, కస్తూరి యాదగిరి ,బరిపాటి ఇస్తారు ,ధార యాదగిరి ,గాజుల శ్రీకాంత్ ,చంద్రయ్య పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుపేద ప్రజల అభ్యున్నతికై 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని, ప్రముఖ సినీ హీరో నందమూరి తారక రామారావు స్థాపించారని ఆ పార్టీ కన్వీనర్ మల్‌రెడ్డి సాంబి రెడ్డి అన్నారు.



చౌటుప్పల్

మండల కేంద్రంలో బుధవారం రైల్వే గేట్ ఆవరణలో టీడీపీ41 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆ పార్టీ జెండా ఎగరవేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాచర్ల నరసింహులు, వడ్డేమాన్ వెంకటేశు, భోగ సంతోష్, కొంతం సిద్ధార్థ,బిక్షపతి, అంగిరేకుల సత్యనారాయణ, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

అమరవీరుల జ్యోతిని బీవీ. రాఘవులకు అందజేసిన సీపీఐ(ఎం) పులిగిల్ల గ్రామ నాయకులు



నవతెలంగాణ -వలిగొండ రూరల్

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో మండలంలోని పులిగిల్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో వేముల మహేందర్ గారి జ్ఞాపకార్థంగా అమరవీరుల జ్యోతినిఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుబీవీ.రాఘవులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ,మండల కార్యదర్శివర్గ సభ్యులు సురేందర్, రామచంద్రం, పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు వెంకటరెడ్డి శాఖ కార్యదర్శి చంద్రమౌళి, సహాయ కార్యదర్శి నరసింహ,వార్డు సభ్యులు సీనియర్ నాయకులు చంద్రయ్య, బిక్షపతి, వరికుప్పల శంకరయ్య, వేముల ఆనంద్, వేముల జైపాల్, వడ్డేమాను మధు, వరికుప్పల నరసింహ , వడ్డేమాను రవి పాల్గొన్నారు.

నేమిల హైస్కూల్లో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెమిలలో10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమతా రమేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు చక్కగా రాయడానికి తగిన సూచనలు మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, ప్రసూనకుమారి, బుగ్గారెడ్డి,హసనొద్దీన్,మల్లేశ, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు నమోదు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో బుధవారం ఆయుష్మానగ భారత్ హెల్త్ కార్డు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాయపురం నర్సింహులు ప్రజలకు అవగాహన కల్పించి కార్డు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాయపురం అంజయ్య, గాజరాజు అశోక్, ఖమ్మంపల్లి లక్ష్మయ్య, కూల్ల సత్తయ్య, శీలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, టాలెంట్ పెంచేందుకు మండల కేంద్రంలో బుధవారం శ్రీ రామకృష్ణ విద్యాలయం, ఏకశిలా, ఎవరెస్టు విద్యాలయాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను చిరిగ శ్రీనివాస్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ , ఏకశిలా విద్యాలయాల కరస్పాండెంట్స్ చిర్రా ఇందిరా, బండి రాజుల శంకర్,బడుగు జహంగీర్, పులిపలుపుల మహేష్, మురళి, నంద గంగేష్, కటకం వెంకటేష్, బందెల సుభాష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేసిన మందడి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని నిదానపల్లి గ్రామానికి చెందిన బెల్ల చెంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడంతో బుధవారం మందడి వెంకటమ్మ -మల్లారెడ్డి ట్రస్ట్ చైర్మెన్‌మందడి ప్రభాకర్ రెడ్డి అతని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మల్లన్న గుట్ట చైర్మెన్ కొండ మల్లయ్య గౌడ్, వార్డు సభ్యులు తోటకూరి ఐలయ్య, బాషమల్ల జ్యోతి బాలరాజు, నాయకులు భాష మల్ల రాజు, బోనగిరి రమేష్, సల్ల శ్రీశైలం, గుండెబోయిన మల్లేశం, సల్ల మల్లేశం, కడారి ఐలయ్య, ఈసం గాలయ్య, ఏకుల మల్లేశం, సంకులింగయ్య, వర్కల సుమన్, రాపోలు రమేష్, కడారి యాదయ్య, భువనగిరి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే అధిక పోషకాలు

నవతెలంగాణ -రామన్నపేట

చిరు ధాన్యాల్లో అధిక పోషకా పదార్థాలు ఉంటాయాని, గర్భిణీలు బాలింతలు, ఈ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో జి.జలేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బోగారం గ్రామంలోని అంగాన్ వాడీ కేంద్రంలో పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శాగంటి శైలజ, గ్రామ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. తల్లులకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్త హీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. గర్భవతులకు స్త్రీ మంతులు, 6,7 తరగతి కిశోరబాలికలకు రక్తహీనత, ఎనీమియా పై పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు గోగు పద్మ సత్తయ్య, ఎసిడిపిఒ సమీరమిర్జా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ హేమలత, మండల వైద్యాధికారి డా. అశ్విన్ కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట్ రెడ్డి,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వీనోద, అంగాన్ వాడీ టీచర్లు మేడి శోభ, బత్తుల వసంత, ఆశావర్కర్లు జీ పారిజాత, జి సంధ్యా, మండలంలోని వివిధ గ్రామాల అంగాన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపటినుండి హాత్ సే హాత్ జోడో యాత్ర

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య

నవతెలంగాణ -రామన్నపేట

ఈనెల 31న రామన్నపేట మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేటలో ఈనెల 31న ఉదయం 7గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, మైనార్టీ సెల్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్ వివిధ అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షులు సాయిబాబ, రామన్నపేట పాల సంఘం చైర్మన్ మోటె స్వామి, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -రామన్నపేట



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను విద్యార్థులు పోషించి తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. మణి అభినందించి, బహుమతులు ప్రదానం చేశారు.

వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవం



నవ తెలంగాణ- రామన్నపేట

స్థానిక రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో బుధవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన కళ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మమతా మల్లికార్జున్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులేమో వాళ్ళకు..అప్పులేమో రాష్ట్రానికి...!

- కలగానే రేషన్‌కార్డులు, డబల్ బెడ్రూం ఇండ్లు
- టీపీసీసీ కార్యదర్శి రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నిధులేమో బీఆర్ఎస్ నాయకులకు..అప్పులేమో రాష్ట్ర ప్రజానీకానికి అని టీపీసీసీ కార్యదర్శి రమేశ్‌రెడ్డి ఆరోపించారు.మండలంలో కొనసాగుతున్న హాత్ సే హాత్‌జోడో పాదయాత్ర బుధవారం దూపహాడ్, లింగాల గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏండ్లలో నిరుపేదలకు రేషన్‌కార్డులు, డబుల్ బెడ్రూంలు కలగానే మిగిలిపోయాయని విమర్శించారు.రుణమాఫీ ఊసే లేదన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని,రూ.500 గ్యాస్ అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరువెంకటరెడ్డి, యాట ఉపేందర్, సామసురేందర్‌రెడ్డి, మట్టయ్య, స్వామినాయుడు, గోపాల్‌రెడ్డి, ప్రవీణ్, దేవేందర్, ఫరూక్, సంజయ్, ధర్మ, సిద్దు, నునావత్ సైదులు, పిన్నని సందీప్, దొంగరి మురయ్య, పల్లేటి సంగి, జె.కిరణ్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, నరేష్, సైదులు, సురభి వెంకటేశ్వర్లు, రణపంగ వెంకన్న, మజ్జిగపు నర్సిరెడ్డి,మామిడి కృష్ణయ్య, మామిడి నారాయణ, గార్లపాటి మల్లారెడ్డి, వెంకటరాంరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నల్లపు వెంకటేశ్వర్లు, కాస కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నూతనకల్

మండల ప్రజలకు ముందస్తుగా జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, ఆధ్యాత్మికతను పెంపొందించుకొని శ్రీరామనవమి వేడుకలలో పాల్గొని మానసి కోల్లాసంతో పాటు ప్రశాంతతను పొందాలని కోరారు.

నిరుద్యోగులకు అండగా బీఎస్పీ

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుద్యోగులకు బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ అన్నారు.గురువారం పట్టణంలోని బాబుజీ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో వారు మాట్లాడారు. ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండ కట్టడానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ చేస్తున్న పోరాటాన్ని యువతకు తెలిపారు.టీఎస్పీఎస్సీ బోర్డును రద్దుచేసి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని ప్రవీణ్‌కుమార్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో కుర్చీలు, ఫ్యాన్లు, ఇతర మౌలిక సదుపాయాలు లేవని నిరుద్యోగ యువత పిల్లుట్ల శ్రీనివాస్ దృష్టికి తెచ్చారు.కాగా ఆయన వెంటనే స్పందించి త్వరలో గ్రంథాలయానికి కుర్చీలు సమకూరుస్తానన్నారు.గ్రంథాలయానికి వచ్చి తమ సమస్యలపై స్పందించిన శ్రీనివాస్‌కు నిరుద్యోగ యువత కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతల రమేష్,బీవీఎఫ్ నియోజకవర్గ కో కన్వీనర్ ముదిగొండ నాగయ్య, టౌన్ కన్వీనర్ బత్తుల శ్రీను,కో కన్వీనర్ బత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వుండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ నాగభూషణం అన్నారు.బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన సైబర్ మోసాలు, ఆన్‌లైన్‌లో ఎదురయ్యే సమస్యల పై ఆయన మాట్లాడారు.ఇంటర్నెట్‌లో వచ్చే లింక్ లను క్లిక్ చేయవద్దని, పరిచయం లేని వారికి వ్యక్తిగత వివరాలు తెలుపవద్దని సూచించారు. పోర్న్ సైట్ లు చూడడం ప్రమాదకర మన్నారు.ఏ బ్యాంకు నుండి కూడా ఏటీఎం, పిన్‌నెంబర్లుచెప్పమని ఫోన్ చేయరని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీనెంబర్ ఎవరికి చెప్పవద్దని పేర్కొన్నారు. విద్యా ర్థులు ఎక్కువగా సెల్‌ఫోన్‌లో ఇంటర్నెట్‌తో గడపడం వలన అనేక సమస్యలు వస్తాయని చెప్పారు.పట్టణ సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ లోన్‌యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవడం ప్రమాదకరమని పేర్కొన్నారు.లోన్‌యాప్‌ల నిర్వాహకులు పెట్టే వేధింపులకు తట్టుకోలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ మోసాల వలన డబ్బులు పోగొట్టుకున్నట్టయితే వెంటనే 1930కు ఫోన్ చేసి వివరాలు చెబితే పోగొట్టుకున్న సొమ్ము రికవరీ అయ్యే అవకాశం వుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణాభివృద్ధి కోసం మంత్రి జగదీశ్‌రెడ్డి ఎంతోగాను కృషి చేస్తున్నారని,అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. కమిషనర్ పి.రామానుజులరెడ్డి మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం 40 వ వార్డు కౌన్సిలర్ తాహెర్ మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు పట్టణంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులతో పాటు ఉచితంగా ఇన్సులిన్ అందుబాటులో ఉంచాలన్నారు.5వ వార్డు కౌన్సిలర్ భాషా మాట్లాడుతూ జాతర సమయంలో తమవార్డులో కంటివెలుగు కంటి వెలుగు కార్యక్రమాన్ని పెట్టడం వల్ల ప్రజలు కండ్లను చూయించుకోలేక పోయారన్నారు.తిరిగి తమ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.17 వ వార్డ్ కౌన్సిలర్ చింతల పాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ కంటి వెలుగులో పాయింట్ ఎక్కువ వున్న కొంత మందికి అద్దాలు ఇంకా రాలేదని, అద్దాలు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ కర్పూరపు హర్ష వర్ధన్ మాట్లాడుతూ కంటిఆపరేషన్లకు ఉన్న వారి లిస్టు అందుబాటులో ఉందని, వారిని ఏరియా హాస్పిటల్‌కు పంపిస్తే ఆపరేషన్స్ చేస్తామన్నారు.పట్టణంలో విద్యుత్ సమస్యల గురించి వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్,కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్,ఎలిమినేటి అభినయ్ ,అంగిరేకుల రాజశ్రీ,జ్యోతి శ్రీవిద్య,అనంతుల యాదగిరి,రాపర్తి శ్రీను,భాషా,బచ్చల కూరి శ్రీను,మాలోత్ కమల,వెలుగువెంకన్న,భరత్, పలస మహాలక్ష్మి, జహీర్, పగిళ్ల సుమిలారెడ్డి మాట్లాడుతూ తమ వార్డుల పరిధిలో ఇండ్లపై గల 11 /33 కేవీఏ లైన్లు మార్చాలని,ట్రాన్స్‌ఫార్మర్లు షిఫ్ట్ చేయించాలన్నారు.లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా టౌన్ సరౌండింగ్ వార్డులలో నూతన విద్యుత్ పోల్స్ వేయించి లైన్లు లాగాలని పేర్కొన్నారు.ఎలక్ట్రికల్ ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో అవసరం గల ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థమై కొత్తగా మంత్రి జగదీశ్‌రెడ్డి సీడీఎంఏతో మాట్లాడి పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. నూతనంగా పోల్స్,ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుకు అనుమతి తీసుకొచ్చారన్నారు.అవసరం గల ప్రాంతాలను గుర్తించి పోల్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పట్టణంలో విద్యుత్‌తీగలకు అడ్డంగా వున్న చెట్లను తొలిగిస్తే అట్టి మండలను మున్సిపల్ వారు సహకరించి తీయించాలన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటే వాటిని పరిశీలించి మార్పిడి చేస్తామన్నారు.48వ వార్డులో ఇండ్లపై గల 11 కేవీఏ వైర్లను మార్చడం తమ దృష్టిలో ఉందన్నారు.నిధుల లభ్యతను బట్టి మార్చుతామన్నారు. కౌన్సిలర్లు చెప్పిన విషయాలు సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈలు పరిశీలన చేసి రిపోర్ట్ సమర్పించాలన్నారు.అంగన్‌వాడీ టీచర్లను బీఎల్ఓ డ్యూటీ నుండి తీసివేయాలన్నారు.వార్డులలో నిర్వహించే ఏఎంసీ మీటింగ్‌లకు పిలవడం లేదని స్పష్టం చేశారు.పిల్లలకు పెట్టె ఆహారపదార్థాలు,గ్రుడ్లు నాశిరకంగా ఉంటున్నాయని కౌన్సిలర్లు, సీడీపీఓ కిరణ్మయి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతినెలా వార్డులలో నిర్వహించే ఏఎంసీ కమిటీకి వార్డు కౌన్సిలర్ చైర్మెన్ అని, ఆయన ఆధ్వర్యంలో మీటింగ్ జరిగే విధంగా చూస్తామన్నారు.నాణ్యతతో ఆహార పదార్థాలు సప్లేయి చేస్తున్నారని వాటి విషయంలో ఏమైనా పిర్యాదులు వస్తే పరిశీలించి వాటిని సప్లయి చేసిన వారిపై చర్య తీసుకుంటామన్నారు.అనంతరం కౌన్సిలర్లు రెవెన్యూ విభాగానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడారు.ఆర్అండ్‌బీ ఈఈ యాకుబ్ మాట్లాడుతూ ఎంజీరోడ్డు నందు గల అపోలో ఫార్మసీ ముందు కల్వర్టు నిర్మాణాన్ని పరిశీలిస్తామన్నారు.పట్టణంలోని కుడకుడ,పిల్లలమర్రి,గాంధీనగర్,రాయినిగూడెం,బీబీగూడెం ప్రాంతాలలో మిషన్ భగీరధ నీరు రావడం లేదని కౌన్సిలర్లు అధికారులు, చైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఈఈ జీకేడీ.ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.



మరణం లేనివి జానపద కళలు

నవతెలంగాణ-గరిడేపల్లి

జానపద కళలకు మరణం లేదని, అవి జనజీవన విధానంలో, సంస్కృతి సంప్రదాయాల్లో భాగమని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాంసైదులు అన్నారు.మండలంలోని పొనుగోడు గ్రామంలో నూతనంగా కోలాటం నేర్చుకుంటున్న రేలా కోలాట బృందం మహిళలను కలిసి వారి కోలాట నృత్యానికి కావలసిన సామాగ్రికై ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అందచేసిన రూ.7 వేల ఆర్థికసాయాన్ని మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, గ్రామఅధ్యక్షులు చామకూరి అంజి, అనంతు కర్ణాకర్, రాములు, శివ, రాకేష్, గౌతమ్, నాగరాజు పాల్గొన్నారు.

మన ఊరు- మన పోషణ-మన ఆరోగ్యం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గానుగబండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మన ఊరు, మన పోషణ, మన ఆరోగ్యం కార్యక్రమాన్ని తల్లులు గర్భిణులు బాలింతలు పిల్లలతో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోషక విలువలు కలిగిన తృణధాన్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ వీరాస్వామి, అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ, సత్యవతి, తాళ్ల అనిత, గోవిందమ్మ, గ్రామ పెద్దలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ నేరేడుచర్ల

ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు నేరేడుచర్ల జూనియర్ కళాశాల సెంటర్ నందు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్ మాధవి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ నిరంజన్‌రెడ్డి తెలిపారు.నేరేడుచర్ల జూనియర్ కాలేజీ సెంటర్‌కు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీ, విద్యార్థులతో బాటు స్పందన జూనియర్ కాలేజ్, గరిడేపల్లి కస్తూరిబా జూనియర్ కాలేజ్, గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు.బుధవారం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షకు 235 మంది హాజరు కావాల్సి ఉండగా 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.ఇంటర్ సెకండియర్ పరీక్షలు నేటితో ముగియగా విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన కట్ట బక్క రాములు ఇటీవల మృతి చెందాడు.బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు మృత్యుని కుటుంబసభ్యులను పరామర్శించి ఒక్క క్వింటా బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొచ్చర్ల బాబు, ఎంపీటీసీ ఏర్పుల నరేష్, రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు బయ్య లింగయ్య,గాజుల ఉపేందర్, వీరయ్య దాసరి బాబురావు, తలారి భద్రయ్య, బయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు దేవరకొండ మహేష్ బుధవారం పరీక్షాసామగ్రి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఆర్థికసాయంతో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్సిళ్లు, పెన్నులు అందజేస్తున్నామన్నారు.విద్యార్థులు పరీక్షలకు మంచిగా చదివి మంచిమార్కులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అనంతల మహేష్, చిర్ర మహేష్,ప్రధానో పాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉయ్యాల ప్రసాద్, మహేశ్వరం వెంకటయ్య,అయోధ్య,రావుల హనుమంతు,వీరారెడ్డి, సురేష్,కోడి సమత, ఎస్ఎంసీ చైర్మెన్ సూరారపు అంజయ్య పాల్గొన్నారు.

గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

నవతెలంగాణ-అర్వపల్లి

గర్భిణులకు,బాలింతలకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య అన్నారు.కాసర్లపాడు గ్రామాల్లోని ప్రాథమికపాఠశాలలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎల్.రేణుక, ఏఎన్ఎం నాగరాణి, శ్వేత, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

బడుగులకు రాజకీయ అవకాశం కల్పించిన ఎన్టీఆర్

నేరేడుచర్ల :బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశం కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర నాయకులు పాల్వాయిరమేశ్ అన్నారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొనుగోటి జంగయ్య,కుంటిగొర్ల రామచంద్రుడు, ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జింకల.పిచ్చయ్య, సామసైదులు, నాగేష్, శ్రీరాములు వెంకన్న పాల్గొన్నారు.



వరిపంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

వరిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని ముకుందాపురం, గోరంట్ల గ్రామాలలో క్షేత్ర సందర్శనలో భాగంగా వరిపంటపై ఆశించు మెడవిరుపు తెగులు గురించి రైతులకు సలహాలు, సూచనలు చేశారు.మెడవిరుపు తెగులు నివారణకు పికాసి(స్ట్రోబిన్ 6.78%o త్రిసైకిలేజోలే 20.33 గెలీలియో సేన 400 ఎంఎల్ ఒక ఎకరానికి వాడాలన్నారు.వరికంకులు పాలుపోసుకునే దశలో ఉంటే వెంటనే పిచికారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్వేత, రాకేష్, రైతులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కన్న సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఏర్పడ్డాక సొంత రాష్ట్రంలో నిత్యకల్యాణం పచ్చ తోరణాలతో విరాజిల్లుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.భద్రాద్రి రామయ్య చల్లని దీవెనలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిని సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నారని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొల్పారని పేర్కొన్నారు.లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ లో ఊరూరా జరుపుకుంటున్న శ్రీరామ నవమి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సీతారాముల దీవెనలు పొందాలని పేర్కొన్నారు.

సహకార సంఘం అభివృద్ధి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సహకార సంఘం అభివృద్ధి కృషి చేయాలని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం మండలపరిధిలోని ఎర్రవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడారు. అధ్యక్షత బాధ్యతలు చేపట్టి మూడేండ్లవుతుందన్నారు.ఈ కాలంలో సంఘంలో రైతులకు ఇచ్చిన ఎస్ఏఓ రుణాలు రూ.3 కోట్ల నుండి తాము రూ.4.50 కోట్లకు పెంచామన్నారు.



అదేవిధంగా దీర్ఘకాలిక రుణాలు రూ.1.44 కోట్ల నుండి రూ.2.55కోట్లకు సుమారుగా రైతులకు ఇచ్చామన్నారు. అదేవిధంగా సంఘంలో లేని గోల్డ్ లోన్ సదుపాయాన్ని తమ కమిటీ వచ్చిన తర్వాత ప్రవేశపెట్టి నేటికీ సుమారుగా రూ.2.50 కోట్ల రుణాలిచ్చామన్నారు.అదేవిధంగా రూ. 50 లక్షలతో నూతనంగా 750 మెట్రిక్ టన్స్ గోడౌన్ నిర్మాణం చేశామన్నారు.అదేవిధంగా సంఘం కార్యాలయాన్ని కూడా నూతనంగా రూ.30 లక్షల విలువతో సొంత నిధులతో నిర్మించామన్నారు.అదేవిధంగా గోల్డ్‌లోన్ లాకర్ రైతులకు 75 గోల్డెన్ లాకర్ సదుపాయాన్ని కల్పించామన్నారు.అదేవిధంగా రైతుల సహకారంతో బీక్యాతండాలో మరో 10 గోదామును నిర్మించడానికి మహాజనసభలో తీర్మానించామన్నారు.అదేవిధంగా వానాకాలంలో విత్తనాలను సంఘ పరిధిలో విక్రయించడానికి సీల్ లైసెన్స్ తీసుకొచ్చి రైతులకు విత్తనాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ సంఘం రైతుల సహకారంతో ముమ్ముందు ఇంకా రైతులకు చేరువలో సంఘాన్ని నడిపిస్తానని ఈ సభాముఖంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వీరేపల్లి సుబ్బారావు, పాముల మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు ఉద్దండు, సంఘం వైస్‌చైర్మెన్ కొప్పుల సుభాష్‌రెడ్డి, సంఘం డైరెక్టర్లు, సంఘం సిబ్బంది, సీఈవో హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా భూక్యా నర్సింహ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా భూక్యా నర్సింహ బుధవారం బాధ్యతలను చేపట్టారు.గతంలో ఆయన సత్తుపల్లి వైద్యశాల డాక్టర్‌గా పనిచేశారు.ఇటీవల బదిలీపై కోదాడకు వచ్చారు.



కాగా సూపరింటెండెంట్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు సహకారంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు.

క్లబ్ సామాజిక సేవారంగాల్లో ఈదర కృషి చిరస్మరణీయం

- **పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు వక్కావంతుల నాగార్జున**

నవతెలంగాణ-కోదాడరూరల్

పబ్లిక్ క్లబ్ సామాజిక సేవా రంగాల్లో ఈదర సత్యనారాయణ కృషి చిరస్మరణీయమని ఆ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వక్కవంతుల నాగార్జున,వల్లూరి రామిరెడ్డి అన్నారు.బుధవారం పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ శాశ్వత సభ్యులు, క్లబ్ మాజీ అధ్యక్షులు ఈదర సత్యనారాయణ సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణ ఉపాధ్యాయునిగా,అక్షరాస్యత ఉద్యమంలో మండల జిల్లా కోఆర్డినేటర్‌గా విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు.జన విజ్ఞానవేదికలో పని చేసి మూఢనమ్మకాల నివారణకు కృషి చేశారన్నారు.క్లబ్ అధ్యక్షునిగా అధ్యాత్మిక, పర్యావరణ సంరక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి క్లబ్‌కు వన్నె తెచ్చిన ధన్యజీవి అన్నారు.ఈసందర్భంగా సత్యనారాయణతో అనుబంధం ఉన్న పలువురు క్లబ్‌సభ్యులు, మిత్రులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈదర సత్యనారాయణ ఆశయాలను సాధించాలన్నారు.అనంతరం ఈదర చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపాటి శ్రీనివాసరావు, క్లబ్ ఉపాధ్యక్షుడు తీగల కర్నాకర్, జాయింట్‌సెక్రెటరీ యలమందలనర్సయ్య, కల్చరల్ సెక్రెటరీ తోట రంగారావు, మాజీ అధ్యక్షులు



ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, విద్యాసాగర్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున, గాయకులు రాధాకృష్ణ, క్లబ్ గౌరవ సభ్యులు, ఈదర సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మలిదశ స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి

- **టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు**

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం మలి స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా బుధవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిండిగ విజయ్‌కుమార్,ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు వల్దాసు శ్రీను(రెబల్)ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు.దేశంలో ప్రజలు ఒక విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారని తెలిపారు.నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో బ్రిటీషర్స్ సహజ వనరులను కొల్లగొట్టారని, నేడు బ్రిటిష్ జనతా పార్టీ ఆధ్వర్యంలో సూరత్ నుండి అదానీ కంపెనీ బయలుదేరిందన్నారు.పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశ సహజ వనరులను బ్రిటీష్ జనతా పార్టీ అదానీకి కట్టబెడుతుందని ఆరోపించారు.తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎమ్మెల్యేలు, మంత్రులపై అనర్హత వేటు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్‌గౌడ్,సీనియర్ నాయకులు పిండిగ విజయ్‌కుమార్, మైనారిటీ సెల్ జిల్లాఅధ్యక్షుడు నిజామోద్దీన్, చివ్వెంల మండలఅధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,డీసీసీ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలుగౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి కుందామల్ల శేఖర్,డీసీసీ కార్యదర్శి నాగుల వాసు,ఎల్గూరి వెంకటేశంగౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడురావుల రాంబాబు,చివ్వెంల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పఠాన్, సమీర్, జిల్లా నాయకులు మన్నెం మల్లేష్, పోలేబోయిన నరేష్, పిల్లే, గోలి రాంరెడ్డి, అబ్బాస్, పగిడిమర్రి నవీన్‌కుమార్,పంతం నర్సయ్య,బయ్యా దేవేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ కోటాచలం కోరారు.బుధవారం మండలకేంద్రంలోని సుందరయ్యకాలనీలో నూతనంగా నిర్మించిన చర్చిలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ,డీఎంహెచ్ఓ కోటాచలం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణ చర్యల్లో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.18 ఏండ్లు పైబడిన అవసరం ఉన్న వారికి ఉచిత మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెలవందన,మాలోతు బిచ్చునాయక్,సూపర్‌వైజర్ స్వరూపకుమారి, లలిత, సరిత,వెంకటమ్మ,రజిత,ఎల్లేష్ పాల్గొన్నారు.

పార్టీ ప్రతిష్టకు బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం సూర్యాపేట శాసనసభ్యులుగా జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి మూడోసారి



ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపించు కుందామన్నారు.ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, మాజీఎంపీపీ రౌతునర్సింహారావు, ధరావత్ బాబునాయక్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మిర్యాల గోవిందరెడ్డి, లచ్చిరాంనాయక్,ఉట్కూరి సైదులు,బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుట్ట గురువేందర్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్, అనిల్‌నాయక్ పాల్గొన్నారు.

'బీజేపీ హటావో దేశ్‌కి బచావో'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్రంలో ఉన్న అధికార బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతుకలను నొక్కాలని,వారిపై ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తుందని, స్వతంత్రంగా ఉండాల్సిన ఈ సంస్థలు బీజేపీ జేబు సంస్థలుగా మారాయని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలకూరిబాబు అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏప్రిల్ 14 నుండి మే 16 వరకు సీపీఐ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుందన్నారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.ఏప్రిల్ 22, 23 తేదీలలో అన్ని మండలాలు,గ్రామాలలో పాదయాత్ర చేస్తామన్నారు.సంసోన్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి అనంత వీరబాబు, రైతుసంఘంరాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి వెంకటేశం,పడిగెపాటి సైదిరెడ్డి, కనకయ్య, గంధంసిరి గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ఆమె మాట్లాడారు. పట్టణవాసులందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి పొడి చెత్తను ఎక్కడబడితే అక్కడపడే యొద్దన్నారు.



ఈనెల 29 ,30, 31 తేదీలలో జీరో వేస్ట్ అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమాలలో బాగంగా పట్టణంలో ప్రత్యేకడ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, పార వీరయ్య, భవాని,వెంకన్న, మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీఈఈ పిచ్చయ్య, వీరయ్య, భవాని, వెంకన్న, మెప్మా సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులుగా

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించి ఒక్కరోజు తమ విధులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌గా సిద్దార్థ్, డీటీడీఓగా శ్యాంసన్, ఏటీడీఓగా రంగ, ఏసీఎంఓగా శర్వన్ ప్రధానోపాధ్యాయులుగా అంజి, వార్డెన్‌గా రమేష్ తమ విధులను సక్రమంగా నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, షబ్బీర్, కృష్ణ, శ్రీను, సైదులు, షాహీన బేగం, రామయ్య, కన్హయ్‌లాల్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

రైతులు చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-మర్రిగూడ

రైతులు చిరుధాన్యాల పంటలు పండించడం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, సీడీపీఓ లావణ్య కుమారి అన్నారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఐసీడీఎస్, ఐఎన్ఆర్ఈఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో ఎగ్జిబిషన్ నిర్వహించి, చిరుధాన్యాలతో తయారుచేసిన వంటలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్ఓ తారకరామన్, ఏపీఎం సంకు హరి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ యశోద పద్మ, ఏవో స్పందన, వైద్యులు స్పందన, రాష్ట్ర ఫ్లోరైడ్ పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఏ ఈ ఉమా, ఐఎన్ఆర్ఈఎం ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ కళ్యాణ్, శివ, రైతులు, మహిళా సంఘాల సభ్యులు,అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పాఠశాల చైర్మెన్ జాల యాదగిరి, ఉపాధ్యాయులు, యాదయ్య, ఆనంద్, రామకృష్ణ, రాజు, సూర్యప్రకాష్, నిరజ, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ కార్యవర్గ సభ్యుల ఫిర్యాదుపై విచారణ

నవతెలంగాణ-వేములపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం పీఏసీఎస్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ రాంబాయ్ విచారణ నిర్వహించారు. గత నెలలో సహకార సంఘంలో చైర్మన్, వైస్ చైర్మన్ అధికార దుర్వినియోగానికి పాల్పడినారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎరువుల విక్రయాలలో అవకతవకలు జరిగాయని, కార్యవర్గ సమావేశ తీర్మానంలో ప్రైవేటు వ్యక్తిచే సంతకం చేయించారని, వరుసగా మూడుసార్లు సమావేశానికి హాజరుకాని కార్యవర్గ సభ్యున్ని అనర్హునిగా చర్యలు తీసుకోకపోవడంపై ఫిర్యాదు చేశారు. వీటిపై అసిస్టెంట్ రిజిస్టర్ చేపట్టిన విచారణలో వాస్తవమైనట్లు, ఈ విషయాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు.

ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పరీక్ష కేంద్రంలో సమయపాలన పాటించే విధానాన్ని వివరించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఏవో సురేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



సంపూర్ణ అంధత్వ నిర్మూలనకు ప్రభుత్వం ఏర్పాటు చేసే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని పదో వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు హనుమంతు వెంకటేష్‌గౌడ్, జయ ప్రకాష్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ కృష్ణకుమారి, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, వెంకటేశ్వర్లు, పొన్నబోయిన సైదులు, ప్రదీప్, మహమ్మద్ రైస్, ఇలియాస్, బొడ్డుపల్లి కృష్ణ, నల్లగాసు సత్యనారాయణ, చెరుపల్లి జయలక్ష్మి, లింగయ్య, జగన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-1 పరీక్షకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లా నిరుద్యోగ అభ్యర్థులకు గ్రూప్- 1 ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే. విజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ బీసీ స్టడీ సర్కిల్, నల్లగొండలో ఏప్రిల్ మూడవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 08682 -220007 ను సంప్రదించాలన్నారు.

ఉద్యమకారులకు సమాచారం నిల్

నవతెలంగాణ-చిట్యాల



బీఆర్ఎస్ కార్యకర్తలకే దళితబంధు కింద ఆర్థికసాయం చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణంలో ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్సేతర పార్టీల కార్యకర్తలకు ఇచ్చేదే లేదని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో అందరిని కలుపుకొని ప్రజలలో ఉండాలనే ఆత్మీయ సమ్మేళనాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కానీ నకిరేకల్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ సమ్మేళనాలలో తెలంగాణ ఉద్యమకారుల జాడలేరు, కొందరు సర్పంచులు అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. మంగళవారం చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో చిట్యాల పట్టణం, వనిపాకల, వట్టిమర్తి, నేరడ, ఎలికట్టె, తాళ్ల వెల్లంల, వెంబాయి గ్రామాలకు గాను ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఉద్యమ కారులకు సమాచారం ఇవ్వలేదని వారు తెలిపారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించినా ఉద్యమ కారులకు గుర్తింపు దక్కడం లేదని, త్వరలో ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తాము కూడా భారీగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడ పోతున్నారని తెలుస్తోంది. ఆరు గ్రామాలకు గాను ఐదు గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్‌కు చెందిన వారు కాగా ఒక గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అయి ఉండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్‌లు సమ్మేళనంలో పాల్గొనకపోవడంపై పలు చర్చలకు దారితీస్తుంది. ఉద్యమకారులకు ఎక్కడ చోటు దక్కకపోవడంతో పాటు, పార్టీ కార్యక్రమాలు కూడా తెలియజేప్పక పోవడం గమనార్హం. ఇప్పటికైనా అధిష్టానం కలగజేసుకొని చర్యలు చేపట్టకపోతే నష్టం జరిగే ప్రమాదం పార్టీకి ఉందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, పొట్టివాని తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమావత్ రమేష్‌నాయక్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్ నాయక్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,చింతపల్లి సర్పంచ్ సుంకిరెడ్డి సంజీవరెడ్డి, కేకే తండా సర్పంచ్ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ రవి కుమార్‌నాయక్, ఉప సర్పంచ్ విజయ ధర్మ నాయక్, వినోద్ నాయక్, మాజీ ఎంపీటీసీ సోమనాద్, వార్డ్ మెంబెర్ బాలునాయక్, తదితరులు ఉన్నారు.

డంపింగ్ యార్డు వద్ద చిరుత కళేభరం

- భయాందోళనలో ఆయా గ్రామ ప్రజలు

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



నల్లగొండ జిల్లాలో చిరుత మృతదేహం లభించడంతో కలకలం నెలకొంది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామ శివారులో బుధవారం చిరుత కళేబరం లభించడంతో గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ పక్కన చెట్ల పొదల్లో చిరుత మృతదేహం కనిపించడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీ అధికారులు చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. డపింగ్ యార్డు సమీపంలో పందులు పెద్ద సంఖ్యలో సంచరిస్తుండడంతో పక్కనే ఉన్న పొలాల వాళ్లు మందు పెట్టడంతో అక్కడ సంచరించే పందులు మందును తినగా ఆ పందులను చిరుత తిన్నట్లు అధికారులు భావిస్తున్నారు. చిరుత వారం, పది రోజుల క్రితమే చనిపోయినట్లు అటవీ అధికారులు అనుమానిస్తున్నారు. కొంతకాలంగా కేశరాజుపల్లి, శేషమ్మగూడెం, ఎస్టీ కాలనీ, చందనపల్లి గ్రామాల్లో చిరుత సంచరిస్తున్నట్లు అక్కడి ప్రజలు పేర్కొన్నారు. గతంలో ఆనవాళ్లు ఉండగా డంపింగ్ యార్డ్ పక్కన ఊర పందిని తిని చిరుత చనిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిరుత కళేబరం కూడా కుళ్లిపోయి ఉంది.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో బుధవారం యాద్గార్‌పల్లిలో స్పెషల్ క్యాంప్ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దుండిగల యాదమ్మ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు జాతీయ సేవ పథకం ప్రాముఖ్యత, విశిష్టతను వివరించారు. జాతీయ సమైక్యతను సాధించడంలో యువత పాత్ర ముఖ్యమని చెప్పారు. ఈ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టీ. వెంకట రమణ మాట్లాడుతూ ఈ గ్రామంలో వారం రోజుల పాటు విద్యార్థులు తమ విద్యతో పాటు సామాజిక సేవలను అందించానికి సిద్ధంగా ఉన్న వాలంటీర్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటమ్మ, జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట మహేశ్వర్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.కోటయ్య, హాము, నరేష్, వెంకన్న, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పురపాలక సంఘం బడ్జెట్ ఆమోదం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పురపాలక సంఘ కార్యాలయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ఖుష్బు గుప్తా హాజరయ్యారు. వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ ఇరవై ఒక్క కోట్ల ఒక లక్ష రూపాయలుగా ఆమోదించారు. ఈ సమావేశంలో 2022 -23 ఆర్థిక సంవత్సరం సవరించిన బడ్జెట్ ఆమోదించారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని ఫకీర్‌పురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ పక్షోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ డీ.స్వర్ణ పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, కిశోర బాలికలకు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త అలివేలు, రమేష్, హిమ, గర్భిణీ స్త్రీలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చందుపట్ల, నకిరేకల్, తాటికల్, మంగళపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలలో ఆందోళనకు గురికాకుండా మంచిగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో బిజిఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాదగోని శ్రీలత కొండయ్య, మాజీ ఎంపీటీసీ మిర్యాల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ చింతల శ్రీను, నాయకులు కొప్పు సత్తయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ముత్యాలమ్మ బజారులోని ప్రాథమిక పాఠశాలలో ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వాత రోగం, కీళ్ల నొప్పులకు, మధుమేహం, జ్వరం, జీర్ణకోశ వ్యాధులకు, స్త్రీలకు సంబంధించిన రోగములకు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయుర్వేద, యునాని, మందులు పంపిణీ చేశారు. ప్రజలందరికీ ఉచితంగా కరదీపికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, వైద్యులు డాక్టర్ దుర్గిల, డాక్టర్ మహరాజ్ షాహిన్, డాక్టర్ ఫరూఖి, సిబ్బంది పుష్పలత, ప్రకాష్, రాజేందర్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవాలి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి మండలాల రైతులకు అందుబాటులో ఉండే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడం దుర్మార్గం అన్నారు. వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ చైర్మెన్లు సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యాసంగి ధాన్యం కొనుగోలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీ కేంద్రంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా స్వచ్ఛత మార్షల్ మార్చ్, స్వచ్ఛత ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతి వార్డులో ఇద్దరు మహిళల చొప్పున ఎంపిక చేసి స్వచ్ఛత ఏజెంట్‌గా నియమించి ప్రతి వార్డుని వ్యర్థ పదార్థాలు లేని వార్డుగా ఉండడానికి ఎన్నుకోబడిన మహిళలు, ఇతర మహిళలకు, వార్డులలోని ప్రజలకు అవగాహన కల్పించుటకు నియమించబడ్డారని మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీఎన్ సరిత, ఆర్పీలు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్





2023-24 సంవత్సరానికి నకిరేకల్ న్యాయవాదుల సంఘానికి ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షునిగా అక్కెనపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా దొడ సోమయ్య, కార్యదర్శిగా ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకన్న, కోశాధికారిగా బొబ్బల నరసింహారెడ్డి ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి గరిగంటి ఓంకార్ ప్రకటించారు.

'అధికార బలంతో విర్రవీగితే సహించేది లేదు'

నవతెలంగాణ-వేములపల్లి

అధికార బలం, అంగ బలంతో విర్రవీగితే సహించేది లేదని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రావులపెంట, మొల్కపట్నం, సల్కనూర్, మంగాపురం గ్రామంలో హాత్ సే హాత్ జూడో యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఘనంగా స్వాగతించారు. మొల్కపట్నం గ్రామంలో వృథాగా పడి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. జోడో యాత్రలో భాగంగా రహదారి వెంట ఉన్న హోటల్లో దోషాలు వేసి పలువురిని ఆకర్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమం మరచి అసూయ ద్వేషాలతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. గ్రామాలలో రాజకీయం కోసంప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని, అధిష్టానం ఆదేశాల మేరకు ఈ యాత్ర చేపడుతున్నట్లు పదవి కోసం కాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయినఅర్జున్, ఎంపీపీ పుట్టల సునీత కురుపయ్య, సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, స్వరాజ్యలక్ష్మి, డిసిసి ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి , బీరవోలు సతీష్‌రెడ్డి, రేగట్టె రవీందర్‌రెడ్డి, మధు, పెరిల్లీ నగేష్, కిరణ్‌రెడ్డి, పాండు, కరుణాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్ 2 లో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, టీచర్ మల్లిక, ఆయా సులోచన, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ నల్లగొండ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎల్‌వీ.యాదవ్ మాట్లాడారు. పేదల కష్టాలు చూసి పేదల కోసం, తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడటం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడు పార్టీని స్థాపించి 9 నెలలలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచారని ఆయనసేవలను కొనియాడారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి సత్యనారాయణ, బొంత రమేష్, కూరెళ్ల విజయ్ కుమార్, బక్కతోళ్ళ ఇస్తారి, గుండు వెంకటేశ్వర్లు, జంపాల చంద్రశేఖర్, వీర్ల పరమేష్ యాదవ్, కొండేటి దయాకర్, కాంచనపల్లి క్రాంతి కుమార్, శంకర్, మాడ్గుల శ్రీను, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు, నియోజవర్గ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డేపోయిన శ్రీనివాస్, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిల్లంచర్ల గోపికృష్ణ, అడవిదేవులపల్లి కన్వీనర్ మున్నా వెంకటేశ్వర్లు, దామచర్ల మండలం కన్వీనర్ పవిడిబాటి రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు, దళిత నాయకులు నూక పొంగు కాషాయం, బీసీ నాయకులు గంధం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : చండూరు, గట్టుప్పల్ మండల కేంద్రాలలో టీడీపీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, టీడీపీ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా



మిర్యాలగూడ

ఐలయ్య యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నెట్టు శ్రీకాంత్, మండల నాయకులు ఎండీ, పాషా, పెట్టు గల్లా అంజయ్య, సూరేపల్లి నరసింహ, జినుకాల శ్రీకాంత్, కంప రాములు, బద్దుల వెంకటేష్, శ్రీశైలం మోగుధాల రాములు, చింతకాయల రాజు, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : టీడీపీ పూర్వభవానికి కృషి చేయాలని ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నెల్లూరు దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో టీడీపీ 41 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు జడ రాములు యాదవ్, రమేష్, గుండెబోయిన మల్లయ్య, ఎస్కే. జానీ మియా, వంటిపాక రవి, బాలు, పుట్టల వెంకన్న, గంగుల వెంకన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కరెన్సీతో మోసాలు దూరం

ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకొని డిజిటల్ కరెన్సీ ఉపయోగించడం వల్ల మోసాలకు దూరంగా ఉండవచ్చు అని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. యూనివర్సిటీలో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో ఏర్పాటైన బ్యాంకింగ్ పీఠం ఆధ్వర్యంలో 'డిజిటల్ కరెన్సీ' అనే అంశంపై బుధవారం జరిగిన ఒకరోజు సింపోసియం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ పీఠం ద్వారా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ తీరుతెన్నులు, బ్యాంకింగ్ రంగాల్లో ఉపాధి అవకాశాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, జాతీయ స్థాయి సెమినార్లు, ఎండోమెంట్ లెక్చర్లు నిర్వహించనున్నారు. డిజిటల్ కరెన్సీ వల్ల జరిగే ఉపయోగాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ఆచార్య అలువాల రవి, బ్యాంకింగ్ పీఠం అధ్యక్షులు డాక్టర్ ఆకుల రవి, సభ్యులు డాక్టర్ కౌత శ్రీదేవి, డాక్టర్ అరుణ ప్రియ, డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆర్.రేఖ, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ జీ. లక్ష్మీప్రభ, డాక్టర్ పండరయ్య, వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలిమినేడు గ్రామ పరిధిలో తోకల చంద్రకళ (45) రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు నుండి వస్తున్న ఇన్నోవా కారు ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ధర్మ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో బుధవారం పదవ విద్యార్థులకి వీడ్కోలు సమావేశ కార్యక్రమం ని ర్వహించారు. ఈ కార్యక్రమమునకి ముఖ్య అతిథులు నార్కట్‌పల్లి సీఐ కే.శివరాంరెడ్డి, చిట్యాల ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి గట్టు కిరణ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ గట్టు అలెగ్జాండర్, పాఠశాల డైరెక్టర్స్ ఎండీ. జమీరుద్దిన్, బోళ్ళ జానకిరాంరెడ్డి, సిలివేరు యాదగిరి, ఏనుగు యాదగిరిరెడ్డి, ఏరుకొండ పద్మ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నర్రా భిక్షంరెడ్డి, లావణ్య, శోభారాణి, సునీత, అర్చన, పావని, స్వాతి, లక్ష్మి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశం

నవతెలంగాణ-చండూర్

స్థానిక చండూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ తోకల చంద్రకళవెంకన్న, మున్సిపల్ కమీషనర్ ఎండీ. ఖాజా మొయిజుద్దిన్‌ల అధ్యక్షతన బుధవారం 2023-24 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్, సవరణ బడ్జెట్ సమావేశము నిర్వహించారు. ఈ బడ్జెట్ సమావేశములో 2023-24 వార్షిక బడ్జెట్ ఆదాయం రూ. 59.81 కోట్లు, వ్యయం రూ.59.79 కోట్లు, మిగులు బడ్జెట్ రూ.2.10 లక్షలుగా ప్రవేశపెట్టి కౌన్సిల్ సభ్యులంతా ఆమోదించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాతవెంకటేష్, కౌన్సిలర్స్ వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మగిరిధర్, యాదయ్య, చిలుకూరి రాధికా శ్రీనివాస్, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, కో-ఆప్షన్ సభ్యులు రవిరాల నగేష్, మహ్మద్ ముజాహిద్ ,సయ్యద్ ఖైరుబేగం, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఆర్ఐ అరుణకుమారి, ఈఈ ఎమ్. అరవింద్‌రెడ్డి, కార్యాలయ వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

భట్రాజు కులస్తులను ఆదుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం భట్రాజు కులస్తులను అన్ని విధాల ఆదుకోవాలి అని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు విలాస కవి రామరాజు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి రఘురామరాజు ప్రధాన కార్యదర్శి దేనుమకొండ శేషం రాజులు కోరారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సూర్యాపేట బట్రాజులసంఘం కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ బట్రాజు కులస్తులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు వారి పిల్లలకు ఉన్నత చదువులకై తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎన్నికై సూర్యాపేటకు చెందిన బహటం డాక్టర్ శ్రీనివాసరాజును కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు దేనుమకొండ పట్టం రాజు, సరికొండ నాగరాజు, కూరపాటి వేణుగోపాల, కృష్ణంరాజు, సరికొండ రామలింగరాజు, ధూపాటి అంజమ్, రాజు నక్కనాగరాజు, సింగ రామరాజు, జయదీప్ హోటల్ తంగేళ్ల వెంకట, పిచ్చం రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవం నినాదంతో ఆవిర్భవించిన టీడీపీ

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని నియోజకవర్గ నాయకులు ముత్తినేని సైదేశ్వరావు, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ,కాపుగల్లు పిఎసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం లు అన్నారు.బుధవారం తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దీనోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి.పిడతల శ్రీనివాసరావు, ఉన్నం హన్మంతరావు, చిలుకూరు మండలకన్వీనర్ కొండాసోమయ్య, అనంతగిరి మండలపార్టీ కన్వీనర్ చాపలశ్రీను, కొల్లుగణేష్, పల్లపునాగేశ్వరావు,కొల్లుసత్యనారాయణ,రేవంత్ రెడ్డి, ఏటుకూరిసురేష్, దామరచర్ల వీరప్రసాద్,సోమపంగుసహదేవ్, కే. రాజేష్ , ఈవిఆర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.